తెలంగాణలో 87 వేల మందికి ఉద్యోగవకాశాలు..!



# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్: సంపుటి :13 - సంచిక 166 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శనివారం 26- 10 - 2024 పేజీలు : వెల - 2




# అమరావతి పనులపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



2లో

- అమరావతి నిర్మాణంలో భాగంగా గతంలో పిలిచిన కాంట్రాక్టులు 15 రోజుల్లో రద్దు చేస్తున్నట్లు మంత్రి నారాయణ వెల్లడి
- నవంబర్, డిసెంబర్ నెలల్లో అన్ని పనులకు కొత్తగా టెండర్లు
- సచివాలయ భవనాల నిర్మాణాలకు డిసెంబర్‌లో, అసెంబ్లీ, హైకోర్టు భవనాలకు జనవరి నెలాఖరులో టెండర్ల ఖరారు

అమరావతి పల్లె వెలుగు న్యూస్

రాజధాని అమరావతి పనులపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల నిర్ణయం తీసుకోవడంతో అమరావతిలో రాజధాని నిర్మాణాలు పూర్తిగా ఆగిపోయాయి. 2019 ఎన్నికలకు ముందు చేపట్టిన పనులు నిలిచిపోయాయి. ఇటీవలి ఎన్నికల్లో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజధాని పనులకు అమరావతిలో కదలిక ప్రారంభమైంది. ఇప్పటికే రాజధాని ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో రాజధాని నిర్మాణాలపై మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. అమరావతి నిర్మాణంలో భాగంగా గతంలో పిలిచిన కాంట్రాక్టులను అమరావతి పనులపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

## నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం

- మంత్రి టి.జి.భరత్, మేయర్ బి.వై. రామయ్య
- స్థానిక సమస్యలపై వాడివేడిగా చర్చ
- ఆక్రమణల తొలగింపు, తాగునీటి సమస్యపై సుదీర్ఘ చర్చ
- విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం
- 6 తీర్మానాలు, రూ.1.85 కోట్ల నిధుల ఖర్చుకు ఆమోదముద్ర

2లో

పల్లె వెలుగు న్యూస్ కర్నూలు బ్యూరో..



## రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలిచేలా పనిచేయాలి సీఎం చంద్రబాబు

- త్వరలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల నేతలతో చంద్రబాబు భేటీ
- టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం

2లో




ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నేడు నాలుగు జిల్లాల టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో... ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. తూర్పుగోదావరి-పశ్చిమ గోదావరి...

## ఈ దీపావళి నుంచే ఉచిత గ్యాస్ సిలిండర్లు... విధివిధానాలు వెల్లడించిన మంత్రి నాదెండ్ల





రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఈ దీపావళి నుంచే మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, సంబంధిత మార్గదర్శకాలను, విధి విధానాలను నిర్దేశిస్తూ ఇవాళే ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు తెలిపారు. సచివాలయం నాలుగో బ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడారు.

-మిగతా2లో

- రాష్ట్రంలోని అర్హులందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు
- ఎన్నికల హామీని నిలబెట్టుకుంటున్నామన్న మంత్రి నాదెండ్ల
- ఎల్.పి.జి.కనెక్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు అర్హతగా పథకం అమలు

## చీరకొంగులో చిట్టీలు..

## గ్రూప్ 1 మెయిన్స్‌లో మహిళ కాపీయింగ్



తెలంగాణ పల్లె వెలుగు న్యూస్

తెలంగాణలో 563 గూప్-1 పోస్టులభర్తీకి సోమవారం మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించారు. నాలుగో రోజు ఎకానమీ అండ్ డెవలప్మెంట్ ఎగ్జామ్‌లో ఓ అభ్యర్థిని కాపీయింగ్ చేస్తూ అడ్డంగా దొరికిపోయింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని సీవీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో జరిగింది.

చాలా మంది విద్యార్థులు పదోతరగతి, ఇంటర్, డిగ్రీలో పరీక్షలు రాసే సమయంలో చిట్టీలు తీసుకొచ్చి కాపీ కొడుతుంటారు. అలా పరీక్షల్లో కాపీ కొట్టే సమయంలో ఒక్కోసారి దొరికిపోతుంటారు. దీంతో వెంటనే ఇన్విజిలేటర్ వారిని పరీక్ష రాయకుండా డిబార్ చేయడం వంటివి మనం చూసే ఉంటాం. అయితే ఇప్పుడు కూడా అలాంటిదే జరిగింది. ఆ కాపీయింగ్ ఇంటర్, డిగ్రీలో కాదు.. గ్రూప్ 1 ఎగ్జామ్‌లో జరిగింది.

### 563 గూప్-1 పోస్టుల భర్తీకి ఎగ్జామ్

రాష్ట్రంలో 563 గూప్-1 పోస్టుల భర్తీకి సోమవారం మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని 46 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించారు. ఈ మెయిన్స్ ఎగ్జామ్స్‌కి మొదటి రోజు మొత్తం 31,403 మందికి గానూ 22,750 మంది హాజరయ్యారు.ఈ ఎగ్జామ్స్ అక్టోబర్ 22 నుంచి అక్టోబర్ 27 వరకు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగానే ఈ పరీక్షలు మొదలై మూడు రోజులు సజావుగా సాగిపోయాయి. కానీ నాలుగో రోజు మాత్రం అనుకోని సంఘటన జరిగింది.

-మిగతా2లో

## అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ 'గార్డియన్' మాత్రమే..

- వైఎస్సార్ అభిమానులకు వైఎస్ షర్మిల 3 పేజీల బహిరంగ లేఖ
- వైఎస్ ఉన్నప్పుడు స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలేనన్న షర్మిల
- ఆయన స్థాపించిన వ్యాపారాలు జగన్ సొంతం కాదని వ్యాఖ్య
- ఇవాళ్టి వరకు తనకు న్యాయంగా రావాల్సిన ఒక్క ఆస్తి కూడా తన చేతుల్లో లేదని ఆవేదన
- వైఎస్ బతికి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది పూర్తిగా అవాస్తవమన్న షర్మిల



వైఎస్సార్ అభిమానులకు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల 3 పేజీల బహిరంగ లేఖ రాశారు. వైఎస్సార్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగా ఈ లేఖ రాస్తున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ ఎప్పుడూ తనను తక్కువ చేసి చూడలేదన్న షర్మిల... ఆయన సమాన వాటా ఉండాలని అనేవారని చెప్పుకొచ్చారు. ఇక వైఎస్ ఉన్నప్పుడు స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలేనని ఆమె స్పష్టం చేశారు. ఆయన స్థాపించిన వ్యాపారాలు జగన్ సొంతం కాదన్నారు. అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ 'గార్డియన్' మాత్రమేనని షర్మిల తెలిపారు. నలుగురికి సమానంగా పంచి పెట్టాలనేది జగన్ బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. వైఎస్సార్ ఉద్దేశమేంటో కుటుంబ సభ్యులకు, సన్నిహితులందరికీ తెలుసని అన్నారు.

-మిగతా2లో

## మూసీ నది సర్వనాశనానికి కాంగ్రెస్ పార్టీనే కారణం: బండి సంజయ్

- మూసీ ప్రక్షాళన అంశంలో కాంగ్రెస్ ఐ బీజేపీ
- మూసీ పరీవాహక ప్రాంతాల్లో మంత్రులు తిరగాలన్న బండి సంజయ్
- సీఎం రేవంత్ రెడ్డి పొంతన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం




మూసీ ప్రక్షాళన అంశంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ఈ అంశంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. మూసీ నది సర్వనాశనానికి కాంగ్రెస్ పార్టీనే కారణమని ఆరోపించారు. పరిశ్రమలకు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చింది కాంగ్రెస్సేనని మండిపడ్డారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో మంత్రులు తిరగాలని బండి సంజయ్ స్పష్టం చేశారు.

మూసీ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొంతన లేకుండా మాట్లాడుతున్నారని, మూసీ సుందరీకరణా? లేక, పునరుజ్జీవమా? అనేదానిపై స్పష్టత లేదన్నారు. గతంలో లక్షన్నర కోట్లు ఖర్చు అన్నారు... ఇప్పుడు ఆ మాట అనలేదంటున్నారు అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన పేదల కోసం కాదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా పేరిట డ్రామా ఆడుతున్నారని ధ్వజమెత్తారు.

## అమరావతి పనులపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఇప్పటికే రాజధాని ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో రాజధాని నిర్మాణాలపై మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. అమరావతి నిర్మాణంలో భాగంగా గతంలో పిలిచిన కాంట్రాక్టులను 15 రోజుల్లో రద్దు చేసి కొత్తవి ఆహ్వానించనున్నట్లు మంత్రి తెలిపారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో అన్ని పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు.

360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, లే అవుట్లు, కొండవీటి, పాలవాగు, గ్రావిటీ కెనాల్స్, కరకట్ట రోడ్డుకు టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. సచివాలయ భవనాల నిర్మాణాలకు డిసెంబర్‌లో, అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలకు వచ్చే ఏడాది జనవరి నెలాఖరులో టెండర్లు ఖరారు చేస్తామని వెల్లడించారు. అమరావతి రైల్వే లైన్ కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం శుభపరిణామమంటూ ఈ సందర్భంగా మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. 15 రోజుల్లో రద్దు చేసి కొత్తవి ఆహ్వానించనున్నట్లు మంత్రి తెలిపారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో అన్ని పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు.

360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, లే అవుట్లు, కొండవీటి, పాలవాగు, గ్రావిటీ కెనాల్స్, కరకట్ట రోడ్డుకు టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. సచివాలయ భవనాల నిర్మాణాలకు డిసెంబర్‌లో, అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలకు వచ్చే ఏడాది జనవరి నెలాఖరులో టెండర్లు ఖరారు చేస్తామని వెల్లడించారు. అమరావతి రైల్వే లైన్ కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం శుభపరిణామమంటూ ఈ సందర్భంగా మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు.

## రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలిచేలా పనిచేయాలి సీఎం చంద్రబాబు

కృష్ణా జిల్లా-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని టీడీపీ నేతలకు సూచించారు.

గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు నవంబరు 6వ తేదీ లోపు పూర్తిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కష్టపడి పనిచేస్తున్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులు గెలిచేలా చూడాలని పేర్కొన్నారు. జనసేన, బీజేపీ శ్రేణులను కూడా కలుపుకుని సమన్వయంతో ముందుకెళ్లాలని నిర్దేశించారు.

అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టాలని, 2029 ఎన్నికల్లోనూ ఎన్డీయే గెలుపే లక్ష్యంగా ఇప్పటినుంచే కృషి చేయాలని చంద్రబాబు సూచించారు. మండలాల వారీగా ఎన్డీయే సమన్వయ కమిటీలు పెట్టాలని అన్నారు. ప్రతి చోట మూడు పార్టీల నేతలతో సమన్వయ భేటీలు నిర్వహించాలని తెలిపారు.

## ఈ దీపావళి నుంచే ఉచిత గ్యాస్ సిలిండర్లు... విధివిధానాలు వెల్లడించిన మంత్రి నాదెండ్ల

ఈ నెల 31 న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, తదుపరి వెంటనే ప్రతి ఇంటికీ మొదటి గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. ఎల్.పి.జి.కనెక్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు అర్హతగా ఈ పథకం అమలు చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు.

రాష్ట్రంలో 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు, 1.47 రేషన్ కార్డులు ఉన్నాయని, వీరిలో అర్హులు అందరికీ ఈ పథకం వర్తింపచేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం అమలుకై ప్రతి ఏడాది ప్రభుత్వం పై రూ.2,684.75 కోట్ల మేర భారం పడుతుందన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కుంటున్నా సరే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు.

**విధివిధానాలు...**

ఈ పథకం అమల్లో భాగంగా ఈ నెల 29 నుంచి గ్యాస్ బుకింగ్స్ ప్రారంభిస్తారు. గ్యాస్ బుకింగ్ చేసుకోగానే ఒక ఎస్.ఎం.ఎస్. సంబంధిత లబ్ధిదారుని ఫోన్ నెంబరుకు వెళుతుంది.

పట్టణ ప్రాంతాల్లో అయితే గ్యాస్ బుక్ చేసుకున్న 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో అయితే గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల్లో సిలిండ్లను డెలివరీ చేస్తారు.

అదే విధంగా, గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసిన 48 గంటల్లోనే డి.బి.టి. విధానం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా రాయితీ సొమ్ము జమ చేస్తారు. ప్రభుత్వం అందజేసే మూడు ఉచిత సిలిండర్లలో మొదటి సిలిండర్ మార్చి 31 లోపు, రెండోది జూలై 31 లోపు, మూడోది నవంబరు 30 లోపు ఎప్పుడైనా పొందవచ్చు.

ఈ పథకం అమలుకై ఏడాదిని మూడు బ్లాక్ పీరియడ్లు పరిగణిస్తారు. మొదటి బ్లాక్ పీరియడ్ ఏప్రిల్ 1 నుండి జూలై 31 వరకు, రెండో బ్లాక్ పీరియడ్ ను ఆగస్టు 1 నుండి నవంబరు 31 వరకు మరియు మూడో బ్లాక్ పీరియడ్ ను డిసెంబరు 1 నుండి మార్చి 31 వరకు పరిగణిస్తారు.

ఈ పథకం అమల్లో లబ్ధిదారులకు సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు.

కాగా, ఈ పథకం అమలుకు సంబంధించి ఇప్పటికే మూడు ఆయిల్ కంపెనీలతో మాట్లాడం జరిగిందని, ఆయిల్ కంపెనీల వద్ద మరియు ప్రభుత్వం వద్ద ఉన్న డేటాను సమన్వయం చేసుకుంటూ ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ఈ పథకం అమలుకై ఆయిల్ కంపెనీలకు అడ్వాన్సుగా రూ.894.92 కోట్లను ఈ నెల 29న చెక్కు రూపేణా చెల్లించడం జరుగుతుందన్నారు.

## చీరకొంగులో చిట్టీలు.. గ్రూప్ 1 మెయిన్స్‌లో మహిళ కాపీయింగ్..

ఎకానమీ అండ్ డెవలప్మెంట్ ఎగ్జామ్ జరుగుతుండగా.. ఓ అభ్యర్థిని కాపీయింగ్ చేస్తూ అడ్డంగా దొరికిపోయింది.

అచ్చం స్కూల్, కాలేజీలో కాపీయింగ్ చేసినట్టుగా.. స్టేట్ లెవెల్ హయ్యర్ ఎగ్జామ్ అయిన గ్రూప్1లో కాపీయింగ్ చేసింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లాలో జరిగింది. వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం మంగల్ పల్లిలోని సీవీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. అయితే 4వ రోజున కాపీయింగ్ చేస్తూ ఓ మహిళా అభ్యర్థిని అధికారులకు చిక్కింది.

చీర కొంగులో చిట్టీలు

ఏకంగా చీర కొంగులో చిట్టీలు తీసుకొచ్చింది. ఇక కాపీయింగ్ చేస్తున్న క్రమంలో ఇన్విజిలేటర్ గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. దీంతో అధికారులు పోలీసులకు సమాచారం అందించగా.. కాపీయింగ్ చేసిన అభ్యర్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా ఆ అభ్యర్థినిది మహబూబ్ నగర్ జిల్లా పెద్దమందాడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామం అని తెలిసింది. అంతేకాకుండా ఆమె గవర్నమెంట్ ఉద్యోగిని అని సమాచారం.

## అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ 'గార్డియన్' మాత్రమే..

ఆయన బతికి ఉన్నంతవరకు ఏ ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదని తెలిపారు. అలాగే వైఎస్ మరణించాక కూడా ఏ ఆస్తి పంపకాలు జరగలేదన్నారు. ఇవాళ్టి వరకు తనకు న్యాయంగా రావాల్సిన ఒక్క ఆస్తి కూడా తన చేతుల్లో లేదని షర్మిల వాపోయారు.

వైఎస్ బతికి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది పూర్తిగా అవాస్తవం అని పేర్కొన్నారు. తాను జగన్ ఆస్తుల్లో వాటా అడుగుతున్నాననేది హాస్యాస్పదంగా ఉందన్నారు. తనకంటూ వ్యక్తిగతంగా ఆస్తులపై మోజు లేదన్నారు. కేవలం తన బిడ్డలకు ఈ ఆస్తులు చెందాలనేది వైఎస్ అభిమతంగా షర్మిల పేర్కొన్నారు.

# నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం

కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్యం శాఖల మంత్రి టి.జి. భరత్, నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ కాలనీలోని కౌన్సిల్ హాలులో మేయర్ అధ్యక్షతన నగరపాలక పాలకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి మంత్రితో పాటు ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, బొగ్గుల దస్తగిరి, కమిషనర్ ఎస్.రవీంద్రబాబు హాజరయ్యారు.

ముందుగా ఇటీవల చివరి శ్వాస విడిచిన ప్రముఖ దిగ్గజ వ్యాపారవేత్త రతన్ టాటా మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మంత్రి హెూదాలో తొలిసారి పాలకవర్గ వచ్చిన సర్వసభ్య సమావేశానికి వచ్చిన టి.జి. భరత్‌ను మేయర్, కమిషనర్ సత్కరించారు. అనంతరం ఇటీవల కాలంలో కొత్తగా వచ్చిన అధికారులు తమను సభకు పరిచయం చేసుకున్నారు.

తాగునీటి సమస్య, ఆక్రమణలులకు సంబంధించి వాడివిడిగా చర్చ జరిపారు. విద్యుత్తు శాఖకు సంబంధించి కొత్త స్థంభాలు, ప్రదేశాలు మార్పులు, మరమ్మతులకు సంబంధించి సంబంధిత అధికారులపై పలువురు కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పలువులు కార్పొరేటర్లు తమ వార్డులలో స్థానిక సమస్యలను లేవనెత్తారు. పలుపనుల్లో అవకతవకలు జరిగినట్లు కార్పొరేటర్లు లేవనెత్తారు. తాము తెలిపిన సమస్యలను మినిట్స్ రాసుకుని, పురోగతి తెలపాలని పలువురు కార్పొరేటర్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి భరత్ మాట్లాడుతూ నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, మూడు నదులు ఉన్న నగరానికి నీళ్లు లేకపోవడం బాధాకరమన్నారు. వీలైనంతవరకు ప్రజలకు పగటిపూటే నీళ్ళు అందించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. కార్పొరేటర్లు తెలిపిన సమస్యలను, అధికారులు తప్పనిసరిగా మినిట్స్ బుక్ రాసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు కమ్యూనిటీ భవనాలు ఎంతో అవసరమని, నగరంలో పలుచోట్ల కమ్యూనిటీ భవనాల్లో ఉన్న సచివాలయాలను ఖాళీ చేసి వేరే ప్రదేశానికి మార్చాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, రహదారుల విస్తరణ త్వరగా చేపట్టాలని ఆదేశిస్తున్నట్లు పేర్కొన్నారు. నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని, ఇందుకు సంబంధించి ఇటీవల జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చినప్పుడు లేఖ సైతం ఇచ్చినట్లు పేర్కొన్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం మరింత మెరుగుపరచాలని, అత్యవసరమైన రహదారులు, మురుగు నిర్మాణ పనులకు, అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల చిరకాల కోరిక స్మార్ట్ సిటీ సాకారం చేసేందుకు సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తుందని, మంత్రి టి.జి. భరత్ సారథ్యంలో అది నెరవాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. పాలకవర్గ సభ్యులతో పాటు, నూతన ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో నగరాన్ని మరింతగా తీర్చిదిద్దుతామన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి అవకతవకలు, అవినీతి జరిగినట్లు ఆరోపణలు వస్తున్న పనులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు.

ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ కల్లూరు ప్రాంతంలో పార్కు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. నీటి సరఫరాకు సంబంధించిన ప్రాజెక్టులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, కల్లూరు ప్రాంతంలో నీటి సమస్య అధికంగా ఉన్నందున త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ కోడుమూరు నియోజవర్గానికి సంబంధించి మూడు వార్డులలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల సహకారంతో నగరాన్ని అభివృద్ధి చేస్తామని, ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. స్మార్ట్ సిటీ ఎంపికకు సంబంధించి ప్రభుత్వం పలు వివరాలను అడుగుతుందని, త్వరలోనే అది కార్యరూపం దాల్చుతుందని తెలిపారు. సాధ్యమైనంతవరకు పగటిపూటే తాగునీటి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి లేకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. వార్డులలో స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నగరపాలకకు సంబంధించి జరిగిన పనుల్లో ఏవైనా అవకతవకలు జరిగింటే విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్యధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ రాజశేఖర్, ఆర్ఓలు జునైద్, ఇజ్రాయిల్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, పబ్లిక్ హెల్త్ ఈఈ చంద్రమోహన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాలు ఇవే:**

1. ఖాళీలు ఏర్పడిన రెండు పర్యవేక్షకులు (సూపరింటెండెంట్) పోస్టులలో అర్హులైన ఎగువశ్రేణి సహాయకులు టి.అబ్దుల్ వాజీద్, కె.రామక్రిష్ణలకు పదోన్నతి కల్పించి ఖాళీ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపారు.
2. పారిశుద్ధ్య విభాగంలో వివిధ కారణాలతో ఖాళీలు ఏర్పడిన 5 పోస్టులలో అర్హులైన వారిని నియమించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
3. 13వ వార్డులో కెసి కెనాల్ వెంబడి ఆక్రమణలు తొలగించి, కెనాల్ వెంబడి రిటైనింగ్ వాల్ నిర్మించుట, ఫిషరీస్ కార్యాలయం నుండి బంగారుపేట పబ్లిక్ టాయిలెట్స్ వరకు రోడ్డు రహదారి నిర్మాణానికి రూ.60 లక్షలు కేటాయించారు.
4. అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రం నందు నీటి శుద్ధికి సంబంధించి అవసరమైన క్లోరిన్ గ్యాస్ సిలిండర్లు, ప్రీ-క్లోరినేషన్, పోస్ట్ క్లోరినేషన్, ఫెరిక్ అలమ్ సరఫరా కొరకు రూ.1.25 కోట్లు కేటాయించారు.
5. కర్నూలు - గుంటూరు రహదారిని నాలుగు వరుసల రహదారిగా విస్తరణ పనులకు సంబంధించి దామోదరం సంజీవయ్య కూడలి నుండి సాయి గార్డెన్ కాంపౌండ్ వాల్ వరకు భూసేకరణకు మంజూరైన రూ.1 కోటి రూపాయల కన్నా దాదాపు రూ.67 లక్షల పరిహారము అధికంగా చెల్లించాల్సి వస్తున్నందున, 120 అడుగుల రహదారిని 100 అడుగుల రహదారిగా మాస్టర్ ప్లాన్ నందు సవరించి అనుమతి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుటకు ఆమోదించారు.

# 'లడ్కీ బహిన్' గెలుపు గుర్రమేనా?

వచ్చే నెల 20న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్ర ప్రజలే కాదు, యావద్దేశ జనులూ ఆ ఎన్నికల ఫలితాలు ఎలా ఉండనున్నాయనే ఉత్కంఠతో ఉన్నారు. ఇప్పుడు మహారాష్ట్రలోను, విశాల భాతదేశంలోను ప్రజల పిచ్చాపాటీలో రెండు మాటలు ప్రధానంగా వినపడుతున్నాయి. అవి: 'లడ్కీ బహిన్'. అది ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం సరికొత్తగా అమలుపరుస్తున్న 'సంక్షేమ' పథకం. దాని కింద సంవత్సరాదాయం రూ. రెండున్నర లక్షల కంటే తక్కువగా ఉన్న ప్రతి కుటుంబానికి నెలా నెలా ఆ కుటుంబ గృహిణికి రూ.1500 బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. ఇప్పుడు ఈ ఉదార ఆర్థిక హాయమే చర్చనీయాంశంగా ఉన్నది. అయితే అది ఒక నిర్ణాయకమైన రాజకీయ ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నది: గత ఆగస్టు నుంచి రెండు కోట్ల మందికి పైగా మహిళల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్న డబ్బు పాలక మహాయుతి కూటమి ప్రభుత్వంపై ప్రబలంగా ఉన్న ప్రజా వ్యతిరేకతను తొలగించగలదా?

రాష్ట్రాలలో గానివ్వండి లేదా కేంద్రంలో గానివ్వండి అధికారంలో ఉన్న ఏ పార్టీ ప్రభుత్వమైనా ఎన్నికల ముందు నిర్దిష్ట సామాజిక సమూహాలకు నగదు సహాయం పేరిట లంచాలు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. అయితే ఇందుకు ముందెన్నడూ ఇంత హఠాత్తుగా, నిస్సిగ్గుగా, ఆర్థిక పర్యవసానాలను పట్టించుకోకుండా ఓటర్లకు ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయడం జరగలేదు. నవంబర్ 20న తమ ఓటు వేసేనాటికి లడ్కీ బహిన్ లబ్ధిదారులు అయిన మహిళల బ్యాంకు ఖాతాల్లో దీపావళి బోనస్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రాకముందు చివరి నిమిషంలో ప్రకటించారు)తో సహా రూ.7500 జమ అవుతాయి. ఈ ఉదార ఆర్థిక సహాయం అందించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం నెలసరిన ఇంచుమించు రూ.3700 కోట్లు వెచ్చించనున్నది. వార్షికంగా రూ.46 వేల కోట్ల భారం ఆ రాష్ట్ర ప్రభుత్వంపై పడనున్నది. మరి మహారాష్ట్ర ప్రభుత్వ రుణ భారం ఇప్పటికే రూ.7.8 లక్షల కోట్లుగా ఉన్నదని అంచనా ఎన్నికల ముందు మహాయుతి ప్రభుత్వ 'టిజోరి ఖోలో' (ప్రభుత్వ ఖజానాను తెరువడం) రాజకీయాల మూలంగా ఆ రుణ భారం మరింతగా పెరగనున్నదని సీనియర్ బ్యూరాక్రాట్ ఒకరు అన్నారు.

లడ్కీ బహిన్ యోజనను మూడు విధాలుగా చూడవచ్చు. ఒకటి%-% ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అగాఢీని చిత్తుచేసేందుకు ఉద్దేశించిన తెలివైన రాజకీయం. 2024 లోక్‌సభ ఎన్నికలలో పాలక మహాయుతి కూటమి రాష్ట్రంలోని 48 సీట్లలో కేవలం 17ను మాత్రమే గెలుచుకోగలిగింది. ఈ కారణంగా కీలక ఓటర్ల బృందాలను ఆకట్టుకోవడానికై కొత్త మార్గాలను అనుసరించేందుకు ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వానికి అనివార్యమయింది. మహిళలు, యువత లక్షిత ఓటు బ్యాంకులు కదా. మహిళలకు లడ్కీ బహిన్ పేరిట నేరుగా నగదు సహాయం అందించేందుకు, ఆర్థిక తోడ్పాటు అవసరమైన నిరుద్యోగ యువతకు 'లడ్కా భావు' పేరిట నగదు సహాయం చేసేందుకు షిండే సర్కార్ నిర్ణయించింది. లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్ష ఇండియా కూటమి 'సంవిధాన్ ఖత్రే మే హై' (ప్రమాదంలో రాజ్యాంగం) అనే నినాదంతో గణనీయమైన విజయాలు సాధించగా ఇప్పుడు షిండే ప్రభుత్వం నగదు ఆధారిత పథకాలను శాసనసభ ఎన్నికల ప్రధాన ప్రచారాంశంగా చేయడంలో కనీసం తాత్కాలికంగా సఫలమయింది.

పై దృక్కోణానికి ప్రత్యామ్నాయంగా లడ్కీ బహిన్‌ను పూర్తిగా అనైతిక పద్ధతులలోనైనా సరే అధికారాన్ని కైవసం చేసుకోవడమే ధ్యేయమైన క్షుద్ర రాజకీయాలకు చిహ్నంగా చూసితీరాలి. ఇదే అందరినీ అమితంగా వ్యాకులపరుస్తున్న పరిణామం. గత ఐదేళ్లుగా మహారాష్ట్ర దేశంలోనే ఎక్కడా లేని రీతిలో రాజకీయ అస్థిరత్వంతో కుదేలైపోతోంది. ఈ ఐదేళ్లలో మూడు ప్రభుత్వాలు మారాయి. ఒక ముఖ్యమంత్రిని తెల్లవారుజామున గుట్టు చప్పుడు కాకుండా ప్రమాణ స్వీకారం చేయించారు. రెండు ప్రాంతీయ పార్టీలు చీలిపోయాయి. ధనరాశుల, మంత్రి పదవుల ప్రలోభంతో ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. భారత రాజకీయాల సంపూర్ణ నైతిక పతనానికి మహారాష్ట్ర అద్దం పట్టింది. 'వాషింగ్ మెషీన్', 'ఖొఖె చి సర్కార్' (ఒక 'ఖోఖా' ఒక కోటికి సమానం) అనేవి ఇప్పుడు మహారాష్ట్రీయుల రాజకీయ పరిభాషలో అంతర్భాగంగా ఉన్నాయి. ధన బలం, రహస్య బేరసారాలు, ఒప్పందాలు రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా భ్రష్టపరిచాయి. భావజాలం ఏదైతేనేమి రాష్ట్ర శాసనసభ్యులలో మూడోవంతు మంది గత 15 ఏళ్లలో ఒకటి కంటే ఎక్కువ పార్టీలలో ఉన్నవారే!

లడ్కీ బహిన్ లాంటి నగదు సహాయం పథకాలను స్పర్థాత్మక 'రేవడి' రాజకీయాలుగా చూడడం మూడో దృక్కోణం (ఇదే చాలా తార్కికమైనది). ఇవి, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర హానికరమైనవి అనవచ్చు. అనడమేమిటి, అలా నిరూపితమయ్యాయి కూడా. 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉచితాల సంస్కృతికి వ్యతిరేకంగా ఓటర్లను హెచ్చరించారు. రాజకీయ పార్టీలు వాగ్దానం చేస్తున్న ఉచితాలు దేశ ఆర్థిక వ్యవస్థకు చాలా ప్రమాదకరమైనవి అని ఆయన స్పష్టం చేశారు 'రేవడి' సంస్కృతిని పెంచుతున్నవారు ప్రజలకు ఉచిత కానుకలు పంపిణీ చేయడం ద్వారా వారిని తమ స్వప్రయోజనాలకు కొనుగోలు చేసుకోవచ్చని విశ్వసిస్తున్నారని మోదీ గర్హించారు. 'మనమందరమూ సమైక్యంగా ఇటువంటి ఆలోచనలను అరికట్టాలి. దేశ రాజకీయాల నుంచి రేవడి సంస్కృతిని తొలగించాల్సిన అవసరం జరూరుగా ఉందని' ప్రధాన మంత్రి ఘోషించారు.

అదే సందర్భంలో కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నగదు హామీలను, ఢిల్లీ, పంజాబ్ లలో ఉచిత విద్యుత్తు, నీరు సమకూరుస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ ఇచ్చిన హామీలను ప్రధానమంత్రి తీవ్రంగా విమర్శించారు. రెండు సంవత్సరాలు గడిచేసరికి ఇప్పుడు మహారాష్ట్రలో పాలక కూటమిలో ఉన్న బీజేపీ లడ్కీ బహిన్ పథకానికి చొరవ తీసుకున్నది తామేనని గొప్పగా చాటుకుంటోంది. దాని ద్వారా అందే నగదు సహాయం మహారాష్ట్ర మహిళలకు ఆర్థిక సాధికారత సమకూరుస్తుందని బీజేపీ శ్రేణులు వాదిస్తున్నాయి. ఓటర్లకు లంచాలు ఇవ్వడం, వారికి సాధికారత కల్పించడం మధ్య ఉన్న విభజన రేఖ చాలా పలుచన. ముఖ్యంగా ఒకటి రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అటువంటి పథకాలను ప్రవేశ పెడుతున్న రాజకీయ పార్టీలకు ప్రజలకు ఆర్థిక సాధికారత కల్పించడంలో చిత్తశుద్ధి ఉన్నదని భావించగలమా?

నగదు ఆధారిత సంక్షేమ పథకాలకు ముఖ్యంగా మహిళా ఓటర్లు ఒక కీలక ఓటు బ్యాంకుగా ఉన్నారు. 2023లో మధ్యప్రదేశ్‌లో శివరాజ్ చౌహాన్ తన లడ్లీ బెహనా పథకంతో బీజేపీకి విజయం సాధించారు. ఇప్పుడు మహారాష్ట్రలోని మహాయుతి కూటమి ప్రభుత్వం కూడా అదే విధంగా నగదు ప్రయోజనాలను అందిస్తోంది. 2024 లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో దేశ వ్యాప్తంగా ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో ఏడాదికి రూ. ఒక లక్ష జమ చేస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసింది. 'మీరు దారిద్ర్య రేఖకు దిగువున





ఉన్నవారైతే ప్రతి సంవత్సరమూ మీకు రూ. ఒక లక్ష 'ఖటాకట్ ఖటాఖట్ ఆతా రహేగా' అని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అభయమిచ్చారు.

రాహుల్ గాంధీ 'ఖటాఖట్' హామీలు బాధ్యతారాహిత్యానికి పరాకాష్ఠ అని బీజేపీ దుయ్యబట్టింది. ఆయన హామీలు అవాస్తవికమైనవని అధిక్షేపించింది. మరి అదే బీజేపీ, ఇప్పుడు షిండే సర్కార్ 'ఫటా ఫట్' నగదు బదిలీని ఒక 'రాజకీయ గేమ్ ఛేంజర్'గా అభినందిస్తోంది. ఎంత నయవంచన! ఉచితాల సంస్కృతి సామాజిక%-%ఆర్థిక పర్యవసానాలు ప్రశ్నించదగినవి. కార్పొరేట్ కంపెనీల వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను రద్దు చేస్తున్న ప్రభుత్వం అన్నదాతలు అయిన రైతుల పంట రుణాలను మాఫీ చేసేందుకు వెనుకాడడమేమిటి? కష్టకాలంలో పేద మహిళలకు ఆదాయ మద్దతు సమకూర్చడంలో తప్పేమిటి? అసలు సమస్యేమిటంటే ప్రభుత్వ ప్రాథమ్యాలు సరైన విధంగా లేకపోవడమే. నిజమేమిటంటే మహారాష్ట్రలో నగదు సహాయ పథకాన్ని సుపరిపాలన లోటుకు నష్టపరిహారంగా ఉద్దేశించారన్నది ఒక చేదు సత్యం. ఐదేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు విద్యా ప్రమాణాలు, ఆరోగ్యభద్రతా సదుపాయాలను మెరుగుపరిచేందుకు నిధులు సక్రమంగా వినియోగించకుండా ప్రజల వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వాలు గెలవ కష్టసాధ్యమైన ఎన్నికలను ఎదుర్కొనేందుకు ప్రత్యక్ష నగదు ప్రయోజనాలను సమకూర్చేందుకు సిద్ధమవుతున్నాయి. నెరవేర్చని హామీలకు గాను ఇటువంటి లబ్ధిని కల్పించి ఎన్నికలలో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇదెలాంటి సుపరిపాలన?

ఓటర్లు సైతం పోటీ చేస్తున్న అభ్యర్థులతో, (వారి నుంచి మరింత ఆర్థిక లబ్ధి పొందేందుకు) బేరసారాలు చేయడంలో అంతకంతకూ ఆరితేరిపోతున్నారు. ఒక నిర్దిష్ట పార్టీ అభ్యర్థి గెలిచిన అనంతరం తన పార్టీకి విధేయంగా ఉంటాడనే నమ్మకం లేనప్పుడు ఓటర్లు ఆ నేతకు ఓటు వేయాల్సిన అగత్యమేమిటి? అంతకంటే ఎవరు ఎక్కువ డబ్బు ఇస్తే వారికే ఓటు వేయడం మేలు కదా అనే ఆలోచనలో ఓటర్లు ఉన్నారు. ముంబై మురికివాడ నివాసి (లడ్కీ బహిన్ లబ్ధిదారు) అయిన ఒక మహిళ నిర్మొహమాటంగా నాతో ఇలా అన్నారు: 'నేను ఎవరికి ఓటు వేసినా, అధికారంలోకి ఎవరు వచ్చినా ఏ ప్రభుత్వమూ ఇప్పుడు లడ్కీ బహిన్ పథకాన్ని ఆపలేదు'. ఇటువంటి ఓటర్లు జిత్తులమారి స్వభావం గలవారని నేతలు అనుకోవచ్చుగాక! మరి ఓటర్లు ఒక ఆకు ఎక్కువే చదివినవారే కాదూ? అంతిమంగా నేతలను వారు తప్పక కంగుతినిపిస్తారు, సందేహం లేదు.

రాజ్‌దీప్ సర్దేశాయి
(వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్)

# అన్న క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన ఆహారం

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి. భరత్**



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో....** పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని 5 రూపాయలకే అందిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ తెలిపారు.

శుక్రవారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపర్ స్పెషాలిటీ విభాగం పక్కన ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి. భరత్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. కర్నూలు నియోజకవర్గంలో పేదలకు అవసరమైన ప్రదేశాలలో 3 అన్న క్యాంటీన్ లు ఏర్పాటు చేశామని, ఇప్పటికే 2 అన్న క్యాంటీన్ లను ప్రారంభించుకున్నామని ఈ రోజు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏర్పాటు చేసిన 3వ అన్న క్యాంటీన్ ప్రారంభించుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల రాయలసీమలోనే అతిపెద్ద ఆసుపత్రి అని, ఇక్కడికి ప్రజలు నిరంతరం పెద్ద సంఖ్యలో వస్తుంటారని.. ఇలాంటి వారికి తక్కువ ఖర్చుతో నాణ్యత గల ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో ఈరోజు ఇక్కడ అన్న క్యాంటీన్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. పేద ప్రజల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్ ల ద్వారా కేవలం 5 రూపాయలకే నాణ్యతతో కూడిన అల్పాహారం, భోజనాలను అందచేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ లను తీసివేయడంతో పేద ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారన్నారు. ప్రజలకు మేలు చేకూరే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మంచి ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ కార్యక్రమాలను అంచల వారిగా అమలు పరుస్తున్నారన్నారు. ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్నూలు నగరంలో 5 అన్న క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటి వరకు 4 అన్న క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. కల్లూరు పరిధిలోని పరిమళ నగర్, సెట్కూర్ కార్యాలయం వద్ద,



కలెక్టరేట్ ఆవరణలో, పాతబస్టాండ్ కొండారెడ్డి బురుజు సమీపంలో మొత్తం 4 క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని ఈరోజు ప్రభుత్వ వైద్యశాలలో ఉన్నటువంటి అన్న క్యాంటీన్ ప్రారంభించుకున్నామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన పనుల కోసం నగరానికి వచ్చే పేదలకు అన్న క్యాంటీన్ ల ద్వారా 5 రూపాయలకే ఆహారం అందించడం వల్ల ఆకలి తీరడంతో పాటు డబ్బు ఆదా అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు .తొలుత అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన అనంతరం మంత్రి, కలెక్టర్ స్వయంగా ప్రజలకు అల్పాహారాన్ని వడ్డించారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి , స్టేట్ క్యాన్సర్ ఇన్ స్టి ట్యూట్ డైరెక్టర్ డాక్టర్ సి.ఎస్.కె ప్రకాష్, మరియు వివిధ విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల లో మధుమణి నర్సింగ్ హోమ్ అరుదైన ఆపరేషన్

**-కుట్లు, కాట్లు, కోతలు లేకుండా మెదుడు నుండి ముక్కుకు ఏర్పడిన రంధ్రాన్ని పూడ్చివేసిన అరుదైన ఆపరేషన్.**



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25. పల్లె వెలుగు న్యూస్** :కుట్లు, కాట్లు, కోతలు లేకుండా మెదుడు నుండి ముక్కుకు ఏర్పడిన రంధ్రాన్ని పూడ్చివేసిన అరుదైన ఆపరేషన్ నిర్వహించినట్లు మధుమణి నర్సింగ్ హోమ్ సీనియర్ వైద్యులు డాక్టర్ మధుసూదనరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 సంవత్సరాల లక్ష్మీదేవి కడప వాస్తవ్యులు. ఎడమవైపు నుంచి ముక్కు ద్వారా ధారగా నీళ్లు కారుతూ ఉన్నాయి. కడప లో చూపించిన డాక్టర్లు చేసిన ఎంఅర్ఐ , సిటీ స్కాన్ ద్వారా మెదడుకి ముక్కుకు మధ్యలో ఉన్న ఎముకకు రంధ్రం ఏర్పడి దాని ద్వారా నీరు ముక్కు ద్వారా బయటికి వస్తూ ఉందని నిర్ధారణ అయింది. ఈ పరిస్థితిని సిఎస్ఎఫ్ రైనోరియా సిఐఎస్ఎఫ్ రైనోరియా అంటారు. దీనికోసం పేషంటును చెన్నై గాని హైదరాబాద్ గాని బెంగళూరు గాని వెళ్లి చేయించుకోవాలి. ఇక్కడ చేసే దానికి వసతులు ఉండవని చెప్పారు. వారికి తెలిసిన మెడికల్ రిప్రజెంటేటివ్ ద్వారా మధుమణి నర్సింగ్ హోమ్ లో ఈ ఆపరేషన్లు చేయగలిగిన అధునాతన పరికరాలు ఉన్నాయని తెలుసుకుని రావడం జరిగింది. అక్టొబర్ 23వ తేదీ విజయవంతంగా ఆపరేషన్ ని డాక్టర్ చిత్తలూరు మణిదీప్ విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ఆపరేషన్కు సీనియర్ వైద్యులు డాక్టర్ మధుసూదనరావు అసిస్టెంట్ ఇఎన్టి వైద్యులు డాక్టర్ రోహిత్ మత్తుమందు డాక్టర్ మాధవి ఇవ్వగా ఆపరేషన్ను 6 పొరల పద్ధతిలో ఆ రంధ్రాన్ని పూడ్చి వేయడం జరిగింది ఇందులో ఆధ్యాధునికమైన లేజర్లు, కోబ్లేటర్లు, డిబ్రిడర్లు, ఎండోస్కోప్స్ అనేటువంటి పరికరాలు ఉపయోగించి ఈ మెదుడుకు ముక్కుకు మధ్యలో ఏర్పడిన రంధ్రాన్ని పూడ్చి వేయడం జరిగింది,. నగరాలకు దీటుగా నంద్యాలలో ఈఎన్టి రంగంలో కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల ఆపరేషన్లను ప్రజలకు తక్కువ ఖర్చుతో చేస్తున్న రెఫెరల్ ఈఎన్టి ఆసుపత్రి మధుమణి నర్సింగ్ హోమ్. 35 సంవత్సరాలుగా నంద్యాల చుట్టుపక్కన ప్రాంతాలకు ఈఎన్టి వైద్య సేవలందిస్తోందన్నారు.

# క్రాకర్స్ షెడ్లకు భూమి పూజ చేసిన ఎన్ఎండి ఫిరోజ్ , ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 .పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల స్థానిక బొమ్మలసత్రం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నందు తిరువీధి మణికంఠ ఆధ్వర్యంలో క్యాకర్స్ అమ్మడానికి ఏర్పాట్లు చేస్తున్న క్యాకర్స్ షెడ్లకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ , ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాలలో క్రాకర్స్ షెడ్ లకు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు అలాగే ఈ దీపావళి పండుగ అందరూ సంతోషంగా జరుపుకోవాలని ప్రతి ఒక్కరి ఇంట్లో సుఖశాంతులు వెదజల్లాలని కోరుకుంటున్నామన్నారు . ఈ కార్యక్రమంలో పబ్బతి వేణు , ఎగ్జిబిషన్ శీను , బాబుల్లా , ఇసుక చాంద్ , గుల్లి , అలీ , ప్రథమనంది ఆలయ పూజారి ప్రవీణ్ మరియు గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపల్ మరియు లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఆకస్మికముగా తనిఖీ





**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా ఆర్ వెంకటరమణ గోకవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ,యర్రమటం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ఆకస్మికముగా తనిఖీ చేశారు.వైద్యాధికారులు,వైద్య ఆరోగ్య సిబ్బంది సమయ పాలన తప్పని సరిగా పాటించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ఈ తనిఖీ లో భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లోని ఒపి విభాగాన్ని ,అక్కడ వున్నటువంటి రోగులకు, వారికి అందె సేవలు మరియు చికిత్సలు,మందులు, వారి పట్ల వైద్యాధికారి మరియు వైద్య ఆరోగ్యసిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు మరియు ఒపి విభాగ్యములోని రికార్డులను మరియు రిపోర్టులను తనిఖీ చేయడమైనది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ఐఈసి మెటీరియల్ ప్రదర్శన ను అవగాహన కొరకు ప్రజలకు మరియు రోగులకు అందుబాటులో ఉండే విధముగా ప్రదర్శించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. కాన్పు వార్డును పరిశీలించి కాన్పు కొరకు వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ ని వీలైనంత వరకు నార్మల్ కాన్పు అయ్యే విధముగా జాగ్రత్త వహించవలేనని మరియు మాతాశిశు సంరక్షణ చర్యలు తీసుకోవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. బాలింత స్త్రీ కి మరియు పుట్టిన బిడ్డకు అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టవలేనని మరియు వారికి కార్యక్రమాల క్రింద రావలసిన రాయితీలు సరైన సమయములో అందించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. మందుల గడిని తనిఖీ చేసి అందులో రికార్డులను పరిశీలించడం జరిగినది మరియు ల్యాబ్ ను, వ్యాధినిరోధకాల గదిని తనిఖీ చేసి తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశాలు జారీచేయడమైనది. యర్రమటం ట్రైబల్ ఏరియా లో వున్నటువంటి స్కూల్ ను విజిట్ చేసి మద్యాహన భోజన కార్యక్రమాన్ని తనిఖీచేసి పిల్లలకు ప్రభుత్వము నిర్దేశించినటువంటి మెను ప్రకారం తప్పనిసరిగా భోజనము అందించవలేనని మరియు సూరక్షితమైనటువంటి త్రాగునీటిని పిల్లలకు అందించవలేనని మరియు వైద్యాధికారులు మరియు వైద్య ఆరోగ్యసిబ్బంది తరచుగా కార్యక్రమములో భాగముగా దర్శించి మరియు ముఖ్యంగా ట్రైబల్ ఏరియా లో వున్నటువంటి గ్రామాలను తరచుగా దర్శించి ప్రతి గర్భవతి మరియు బాలింత స్త్రీలను మరియు చిన్నపిల్లలను సంరక్షణ చర్యలు చేపట్టవలేనని ఆదేశాలు జారీచేయడమైనది.

# సెయింట్ లూక్స్ విద్యార్థులకు అన్నదానం




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25. పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల భాను స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు లయన్ ధనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో డాక్టర్ పి. గురురాజా ఎమ్డి జన్మదినం సందర్భంగా సెయింట్ లూక్స్ అంధుల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం భాను స్వచ్ఛంద సంస్థ సౌజన్యం తో నిర్వహించారు .భాను సంస్థ అధ్యక్షులు ధనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ పేదల పెన్నిది డాక్టర్ గురురాజా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులు కొరకు సహాయం చేయడం, వారి జీవితాలలో వెలుగు నింపడం జరిగింది, తన స్నేహితులకు అక్కున చేర్చు కొని వారికి ఏ కష్టం రాకుండా అన్ని రకాలుగా చేయూత ఇస్తున్నా గొప్ప మానవతా వాది అన్నారు, గొప్ప మనసున్న మహారాజు, డా " గురురాజా కు దేవుడు నిండు నూరేళ్ళు మంచి ఆరోగ్యం, బలం, శక్తి, ఇవ్వాలని ఇలాంటి పుట్టిన రోజులు మరిన్నో జరుపు కోవాలని భగవంతున్ని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లక్ష్మీ కి సభ్యులు ధనాల సుమ, లక్ష్మీ , విజయ్ పాల్, దక్క రామదాస్ , ఈశ్వర్ సుబ్బారాజ్, తదితరులు పాల్గొన్నారు.



# రీ సర్వే భూ సంబంధిత సమస్యలు పరిష్కరించుకోండి, తహాశీల్దార్ రత్న రాధిక,

**ఆత్మకూరు అక్టోబర్25పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభల్లో రీ సర్వేకు సంబంధించిన భూ సమస్యలుపరిష్కరించుకోవాలని తహాశీల్దార్ రత్న రాధిక కోరారు, శుక్రవారం మండలంలోని పిన్నాపురం గ్రామంలో రెవిన్యూ అధికారులు గ్రామ సభను నిర్వహించారు, ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ రీ సర్వే భూ సంబంధిత సమస్యలు అయిన జాయింట్ ఎల్ పిఎం ల సబ్ డివిజన్ కోసం 8, విస్తీర్ణం మార్పునకు 3, మొత్తం 11 వినతులు రైతుల నుంచి స్వీకరించిన జరిగిందన్నారు, డిప్యూటీ తహాశీల్దార్ (రీసర్వే) ఆంజనేయులు, మండల ల్యాండ్ సర్వే ఆఫీసర్ రెవెన్యూ సిబ్బంది ఈ సభల్లో పాల్గొన్నారు అని తెలిపారు,, రైతులు ప్రజలు భూ సంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే ఆయా గ్రామాలకు చెందిన వారు వారి గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లోపరిష్కరించుకోవాలన్నారు, రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులే వారి గ్రామాలకు వెళ్లి పరిష్కరించే విధంగా ప్రభుత్వం గ్రామ సభలకు శ్రీకారం చుట్టిందని అన్నారు, భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు గ్రామ సభలను సద్వినియోగం చేసుకొని పరిష్కరించుకోవాలనికోరారు,ఈ గ్రామ సభలో పిన్నాపురం సర్పంచ్ గంగాదేవి,, ఎంపీటీసీ, గ్రామ రెవెన్యూ అధికారులు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు,



# జిల్లా కలెక్టర్ కృంగిన అలగనూరు జలా సాయాన్ని సందర్శించడం పట్ల హర్షం

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా మిడుతూరు మండలములో కృంగిన అలుగనూరు జలాశయాన్ని జిల్లా కలెక్టర్ రాజా కుమారి గునియా సకాలంలో సందర్శించి పరిశీలించి 34 కోట్లతో మరమ్మతులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం పట్ల సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం హర్షం వ్యక్తం చేయడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న తెలిపారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం బ్యాక్ వాటర్ అలగనూరు జలాశయము నీటి ద్వారా వేల ఎకరాలకు ఆరితడి పంటలకు నీరు అందిస్తున్నదని గత ప్రభుత్వం హయాంలో వాటిని మరమ్మత్తు చేయలేకపోవడంతో జలాశయం కట్ట కృంగిపోవడం జరిగిందని అదేవిధంగా ఉంటే రాబోయే వర్షాకాలంలో మరింత క్రుంగి గ్రామాలే మునిగిపోయే ప్రమాదం ఉందని జిల్లా కలెక్టర్ వెంటనే గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి కృంగిన కట్ట మరమ్మత్తులు చేపట్టేందుకు 34 కోట్లు నిధులు మంజూరు చేయాలని



ప్రతిపాదనలు పంపడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.జిల్లాలో అవుకు రిజర్వాయర్. కరకట్ట కూడా అదే పరిస్థితిలో ఉందని మిగిలిన జలాశయాలను జిల్లా కలెక్టర్ సందర్శించి వాటిపై కూడా దృష్టి పెట్టాలని సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కూడా నంద్యాల జిల్లాలో ఉన్న ప్రాజెక్టులు జలాశయాలను సందర్శించి ఆయా ప్రాంతాల్లో ఉన్న ఇబ్బందులను గుర్తించి జిల్లా కలెక్టర్ కి నివేదిక ఇచ్చేందుకు సన్నద్ధమవుతుందని పై నాయకులు అన్నారు.

# చెంచులకు మెరుగైన వైద్యం అందాలి

**-ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పుల సంఖ్య పెంచాలి.. జిల్లా వైద్యాధికారి**

**కొత్తపల్లి: అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్** నల్లమల అడవులకు సమీపంలో ఉన్న చెంచు గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ వైద్యశాలలో సాధారణ కాన్పుల సంఖ్య పెంచాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ సూచించారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలో ఉన్న గోకవరం,ఎర్రమఠం, ప్రభుత్వ వైద్యశాలల్లో ఆకస్మికతనికి చేశారు. ముందుగా వైద్యశాలల్లో ఉన్న రిజిస్టర్లను వైద్యశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ చెంచు గిరిజనులకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపించాలన్నారు. చెంచులు చెడు వ్యసనాలకు బానిసలు అయితే అనారోగ్యాల బారిన పడి మధ్యలోనే జీవితాలు ముగించడం జరుగుతుందన్నారు.

చెంచుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్త పడుతూ వైద్యం అందించాలన్నారు. ముఖ్యంగా వైద్యశాల పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచాలి అన్నారు. వైద్యశాలలో ఉన్న మందులు (కాల పరిమితి లోపు) ఎక్స్ ఫర్ డేటు ఉండే విధంగా చూసుకోవాలి అన్నారు. అలాగే పెద్ద గుమ్మడాపురం గ్రామంలో పనిచేస్తున్న ఎం ఎల్ హెచ్ పి గా పని చేస్తున్న వాణి మందుల వరస క్రమాన్ని గది పరిసరాలను చాలా పరిశు



భ్రంగా ఉంచుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఆ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే రోగుల పట్ల ప్రేమతో వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే ఎర్రమఠం గిరిజన పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు. వంట పాత్రలు కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు, వంటశాల, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంటేనే అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారన్నారు. ఈ తనిఖీల్లో వైద్యాధికారులు విజయేంద్ర, జబ్బీర్, మహమ్మద్ బేగ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## 21 వ అఖిల భారత పశుగణన పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 .పల్లె వెలుగు న్యూస్** నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు డాక్టర్ జి.గోవింద నాయక్ (డిఎహెచ్ఓ) , డాక్టర్ కె శ్రీనివాసరావు డిడి(ఎహెచ్) , డాక్టర్ ఎస్.సి.వి సుబ్బా రెడ్డి (ఏడి) (ఏహెచ్) (ఏవీహెచ్) నంద్యాల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25 తేదీ నుండి 28 వరకు జరుగు పశుగణన పోస్టర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ విడుదల చేశారు . ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మీ ఇంటికి వచ్చే విషయ సేకరణ దారులకు మీ పశువుల సమగ్ర సమాచారం అందించాలని కోరారు తద్వారా పశుగణ రంగ పథకాల రూపకల్పన సహకరించిన వారవుతారన్నారు .



## ప్లంబర్ అసోసియేషన్కు 30 వేలు విరాళము



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 .పల్లె వెలుగు న్యూస్** :ఆశీర్వాద్ పైప్స్ ఏరియా మేనేజర్ బాలాజీ ,ఉమ్మడి కర్నూలు జిల్లా డిస్ట్రిబ్యూటర్ లక్ష్మీ సేల్స్ కార్పొరేషన్ యజమాని సంపత్ రెడ్డి మరియు కౌశిక్ రెడ్డి నంద్యాల ప్లంబర్ అసోసియేషన్కు 30000 రూపాయలు విరాళముగా సహాయము చేసినారు. ఈ సమావేశంలో శ్రీ లక్ష్మీ సేల్స్ కార్పొరేషన్ ఏరియా మేనేజర్ శివానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి సహకరించిన స్థానిక ఆశీర్వాద్ డీలర్స్ కి ప్లంబింగ్ అసోసియేషన్ తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నాము.

## అధిక సాంద్ర విధానం ద్వార ప్రత్తిలో అధిక దిగుబడులు



**జూపాడుబంగ్లా అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లి ఆధ్వర్యంలో జి. ధనలక్ష్మి అధ్యక్షతన తర్తూరు గ్రామం లోఅధిక సాంద్రత విధానం లో ప్రత్తి సాగుపై క్షేత్ర దినోత్సవం నిర్వహించి దిగుబడులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ పద్దతిలో రైతులు ప్రత్తి విత్తనాలు సాలుకు మధ్య దూరం 90 సే. మీ. మరియు మొక్కకు మొక్కకు మధ్య దూరం 15 సే. మీ. గా సాగు చేపట్టాలని తెలిపారు.

శ్రీనివాస్ రెడ్డి పొలం లో పంటకోత ప్రయోగం నిర్వహించి ఎకరాకు 12 క్వింటాల దిగుబడి వస్తుందని తెలియచేసారు.

ముఖ్య అతిధిగా నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ నా పాల్గొని మాట్లాడుతూ రైతులు ఎరువులు, పురుగు తెగులు యాజమాన్యం పై ఖర్చు తగ్గించుకొని, శాస్త్రవేత్తల సూచనల మేరకు వాడాలని అలాగే సమగ్ర వ్యవసాయ విధానాలతో వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా మార్చుకోవాలని సూచించారు. రైతులందరు నూతన వ్యవసాయ పద్ధతులు పాటించి వర్షదార ప్రత్తి సాగు లాభసాటిగా చేసుకోవాలని కోరారు.

కేవీకే శాస్త్రవేత్తలు రమణయ్య,సుధాకర్, బాలరాజు, రవి గౌడ్, ఇందులో భాగంగా ప్రస్తుతం పంట కోత అనంతరం పంట వ్యర్థాలను కాల్చకుండా పొలంలో కలియదున్ని నేల సారవంతంతో పాటు పురుగు తెగుళ్ల ఉధృతి వచ్చే పంటలో తగ్గించగలమణి సూచించారు. పంట పెరుగుదల నియంత్రణ చర్యలు సమయా నుకూలంగా చేపట్టి అధిక దిగుబడులు పొందగలమణి సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని సెభా శాస్త్రవేత్త, కేంద్రీయ పత్తి పరిశోధన స్థానం, కోయంబత్తూరు, నందికొట్కూరు ఏ డి ఏ, విజయ శేఖర్, , జూపాడు బంగ్లా వ్యవసాయ అధికారి కృష్ణా రెడ్డి, షేక్షవాలి ఆర్ ఎస్ కె సిబ్బంది మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.




# పండ్ల తోటల పెంపకంతో... ఆర్థిక బలోపేతం...

### ఎస్సార్ పి నరేంద్ర గౌడ్, పండ్ల తోటల పెంపకం పై చెంచు రైతులకు శిక్షణ,

**ఆత్మకూరు అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్** పకృతి వ్యవసాయ పద్ధతితో ప్రధాన పంటలే కాకుండా పండ్ల తోటల పెంపకం చేపట్టడం ద్వారా అధిక లాభాలు గడిచి ఆర్థికంగా ఎదగవచ్చని సెట్రీస్ టెక్నికల్ మేనేజర్ రాహుల్, రైతు సాధికార సంస్థ ఎస్సార్ పి నరేంద్ర గౌడులు అన్నారు, శుక్రవారం మండల పరిధిలోని కొట్టాల చెరువు గ్రామంలో సెట్రీస్ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉద్యానవన రైతులకు పండ్ల తోటల పెంపకంపై శిక్షణ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా రాహుల్, నరేంద్ర గౌడ్లు,మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకంలో పాటించాల్సిన నియమ నిబంధనలను సలహాలు సూచనలు రైతులకు వివరించడం జరిగిందన్నారు, పండ్ల మొక్కల ఎదుగుదలతో సంభవించే వివిధ రకాల వ్యాధులు వాటి నివారణ పై అవగాహనకల్పించామన్నారు, పండ్ల మొక్కలు నాటినప్పుడు నుంచినిర్లక్ష్యంవీడిఎప్పటికప్పుడు మొక్కలను పర్యవేక్షిస్తూ వాతావరణ మార్పులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలుపమన్నారు, తక్కువ స్థలం ఉన్న బహుళ అంతస్తుల పండ్లతోటల పెంపకం ద్వారా కూడా రైతులు లాభాలు పొందవచ్చని వివరించడం జరిగిందన్నారు, ప్రత్యేకంగా పండ్ల తోటల పెంపకమే కాకుండా ప్రధాన పంటలలో అంతర పంటలుగా కూడా పకృతి వ్యవసాయ పద్ధతిలో తోటలను పెంచుకోవచ్చు అన్నారు, పకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పండ్లకు మార్కెట్లో మంచి గిరాకీ ఉంటుందని అన్నారు, ఐటీడీఏ ద్వారా చెంచులకు అందించే నన్నారి మొక్కలు వాటి పెంపకం అవగాహన



కల్పించామన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్ఆర్జిఎస్ ఏపీవో నాగార్జున ఐటిడిఏ వెలుగు సిసి యూసుఫ్, రైన్ ఫారెస్ట్ అలియన్స్ సిసి శివ నాయక్, సే ట్రీస్ ప్రోగ్రాం మేనేజర్ నారాయణ, ఫీల్డ్ స్టాప్ సుధాకర్, ఎన్ ఎఫ్ ఓ నాగరాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు,

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రక్రియ నిలిపివేయాలి:సిపిఎం

**ఆత్మకూరు అక్టోబర్25 పల్లె వెలుగు న్యూస్** రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు, నివాస గృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం,, పట్టణ కార్యదర్శిఏ. రణధీర్, సీనియర్ నాయకులు ఏం రజాక్ లు డిమాండ్ చేశారు.

శుక్రవారం పట్టణంలోని కిరాణం హమాలి యూనియన్ కార్యాలయం నందు వాకటిపేట శాఖ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాదేశాలకు లొంగి రాష్ట్రంలోని నివాస గృహాలకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెట్టాలని గత వైసిపి ప్రభుత్వం నిర్ణయించింది. అదానీ మరియు షిరిడి సాయి తదితర కంపెనీలకు కాంట్రాక్టులను కట్టబెట్టింది. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకున్నది. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా ఈ మీటర్లను వ్యతిరేకించింది. హైకోర్టులో పిటీషన్లు వేశారు. నేడు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఒప్పందాలను రద్దు చేయకపోగా స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కొనసాగిస్తున్నది. విజయవాడతో సహా పలు ప్రాంతాల్లో అదానీ సంస్థకు చెందిన మీటర్లను తెచ్చి విద్యుత్ కార్యాలయాల్లో భద్రపరుస్తున్నారు. వ్యవసాయ పంపు సెట్లకు, ప్రభుత్వ కార్యాలయాలలోను మీటర్లు బిగిస్తున్నారు .తదుపరి నివాస గృహాలకు మీటర్లు బిగించే ప్రక్రియకు సిద్ధమవుతున్నారు.

మొదటి దశలో వ్యవసాయం పంపు సెట్లకు మీటర్ల పేరుతో క్రమంగా ఉచిత విద్యుత్తుకు ఎసరుపెట్టే ప్రమాదం



ఉంది. నివాస గృహాలకు మీటర్లతో ప్రీపెయిడ్ పద్ధతి మరియు విద్యుత్ వాడే సమయాన్నిబట్టి అదనపు చార్జీలు, మీటర్ల ఖర్చును వినియోగదారులపై వేయటం తదితర రూపాల్లో భారం పడుతుంది. వేలాదికోట్ల రూపాయల ప్రజాధనం మీటర్ల పేరుతో దుర్వినియోగం చేస్తున్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మాట తప్పి కేంద్ర ప్రభుత్వాదేశాలకు లొంగిపోయింది. గతంలో వ్యతిరేకించిన మీటర్లనే కొనసాగించడం వాగ్దాన భంగమే అవుతుంది. బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనాలు కల్పించే ఉద్దేశంతోనే కేంద్రం ఈ స్మార్ట్ మీటర్లను రుద్దుతోంది. వ్యవసాయ పంపు సెట్లకు, నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఆదాని, షిర్డీ సాయి తదితర కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని, బిగించిన మీటర్లను తొలగించాలని సిపిఎం పార్టీ కోరుతున్నది. ఈ మహాసభలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు సద్దాం హుస్సేన్ రోషన్ వలి, జబివుల్లా,మూర్తుజా రహం నూర్, రఫిక్, ఉసెని, మహమ్మద్, మూర్తుజా తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ, జీవన ఎరువులతో పంటలలో అధిక దిగుబడిపై రైతులకు అవగాహన

### బి టి రామానాయుడు. నవభారత్ ఫర్టిలైజర్స్ ఎల్ పి ఫీల్డ్ ఆఫీసర్.

**నందికొట్కూరు అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్** పంటల సాగులో రైతన్నలు రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల భూసారం తగ్గిపోయి, ఆహార ఉత్పతులు విషతుల్యమై పంట దిగుబడి తగ్గడమే కాకుండా పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతాయని, రైతులకు ఎంతో ప్రయోజనకరమైన సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడి సాధించవచ్చునన్ని నవభారత్ ఫర్టిలైజర్స్ ఎల్.ఎల్.పి ఫీల్డ్ ఆఫీసర్ బీటి రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం సేంద్రియ ఎరువులు జీవన ఎరువుల వాడడంపై నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల, నాగటూర్, కొణిదెల తదితర గ్రామాలలో నవభారత్ ఫర్టిలైజర్స్ ఎల్.ఎల్.పి ఫీల్డ్ ఆఫీసర్ బిటి రామానాయుడు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పంటలు సాగు చేసుకుంటున్నా రైతన్నలకు రసాయన ఎరువులు వాడటం వల్ల జరిగిన నష్టాలను సేంద్రియ ఎరువులు మరియు జీవన ఎరువులు వాడడం వల్ల కలిగే ప్రయోజనాలను లాభాలను రైతులకు ఫీల్డ్ ఆఫీసర్ బిటి రామనాయుడు వివరించారు. రైతన్న తాము పండించిన పంటల నుండి అధిక దిగుబడి పొందాలన్న తక్కువ పెట్టుబడులతో సేంద్రియ ఎరువులు వాడి అధిక లాభాలు పొందవచ్చునన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ



ప్రయోజనాలు అందించగలిగిన సేంద్రియ మరియు జీవన ఎరువులు నవభారత్ ఫర్టిలైజర్స్ ఎల్.ఎల్.పి " విజయ గ్రోమిన్ మరియు విప్రోమ్ -5 " వి గోల్డ్ మరియు సుప్రీం లను రైతులకు అందుబాటు ఉంచడం జరుగుతుందన్నారు. ఈ ఏరువుల ల వాడకం మల్ల భూమిలోనే మిత్ర పురుగులైనటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కల కావలసిన పోషకాలను అందించి , మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయన్నారు. రైతులకు ఎంతో మేలుకరమైన రైతన్న ఆశించిన విధంగా తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడి సాధించాలన్న నవభారత్ ఫర్టిలైజర్స్ ఎల్.ఎల్.పి వారు అందించే సేంద్రియ మరియు జీవన ఎరువులను వినియోగించుకోలని, రైతన్నలు అభివృద్ధి బాటలో పయనించాలని వారు రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఏ ఆర్ ఎస్ ఎం బిఅయ్యా స్వామి,మరియు గ్రామ పెద్దలు రైతన్నలు పాల్గొన్నారు.

## ఎవరైనా అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు...

### జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పియస్ .

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.....**జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్బంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో కర్నూలు , ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ సబ్ డివిజన్ లలో టపాసుల విక్రయాలు జరిగే ప్రాంతాలలో పలు జాగ్రత్తలు, సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు ఆదేశించారు.

**ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...**

ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు తెలియజేయాలన్నారు. చట్టం సూచించిన నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు.

కేటాయించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకుని టపాసుల విక్రయాలు చేయాలన్నారు.

నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు.

లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు.



నిబంధనలకు విరుద్ధంగా , అనుమతులు లేకుండా దీపావళి మందు గుండు సామాగ్రి కలిగి ఉన్నా, తయారుచేసినా లేదా అనధికార ప్రదేశాలలో నిల్వ ఉంచినా , విక్రయాలు జరిపినా అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

టపాసుల దుకాణాల వద్ద అగ్నిమాపక వాహనాన్ని, అంబులెన్స్ వాహనాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పని చేసి దీపావళి పండుగ సజావుగా నిర్వహించే విధంగా చూసుకోవాలన్నారు.

దీపావళి పర్వదినం రోజున జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 100 లేదా డయల్ 112 కి గాని లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు గాని సమాచారం అందించాలని, సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఉప తహసీల్దార్ మారుతిని కలిసిన మొబైల్ డిస్పెన్సినింగ్ యూనిట్ నిర్వాహకులు



**బేతంచెర్ల అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల చౌక దుకాణాల సరుకులపంపిణీ వాహన నిర్వాహకులు ( ఎండియు) శుక్రవారం నాడు నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఉప తహసీల్దార్ మారుతిని మర్యాద పూర్వకంగా కలిశారు. డీటీ.మారుతి ని పూలమాల వేసి శాలువా సన్మానం గావించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సక్రమంగా రేషన్ సరుకులను పంపిణీ చేయండని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎండియులు రామ నాయుడు, మహేంద్ర రెడ్డి, సురేంద్ర నాయుడు, మోహన్, బాష, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ,రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సేయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులు.

### స్కూల్ చైర్మన్ నిర్మల కెనడీ



**నందికొట్కూరు అక్టోబర్ 25పల్లె వెలుగు న్యూస్** జాతీయ,రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సేయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని స్కూల్ చైర్మన్ నిర్మల కెనడీ శుక్రవారం తెలిపారు. ఈ సందర్బంగా వారు జాతీయ,రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు జాతీయ స్థాయికి ఎమ్.చైతన్య గౌడ్,రాష్ట్ర స్థాయికి ఏ. జమ్మ్యాయేలు ఎంపికయ్యారని, ఆ విద్యార్థులను స్కూల్ చైర్మన్, కరస్పాండెంట్లు కెనడీ, నిర్మల లు అభినందించారు. ఈ కార్యక్రమం లో భాస్కర్ రెడ్డి, సుబ్బయ్య, శేషన్న, సుంకన్న, స్వాములు పాల్గొన్నారు.

## రీ సర్వేపై గ్రామసభ



**జూపాడుబంగ్లా అక్టోబర్ 25 (నంది పత్రిక)** తరిగోపుల గ్రామంలోశుక్రవారం రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగాతహసిల్దా చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూరైతులుఈ గ్రామ సభకు వచ్చి రీ సర్వేకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న రీ సర్వేకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న అర్జీల రూపంలో అందజేస్తే పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామసభలో రైతుల నుండి71 అర్జీలు సంబంధించినసమస్యలపై అర్జీలు స్వీకరించారు. డిప్యూటీ తాసిల్దార్, మండల సర్వేలు,విఆర్ఓ, విలేజ్ సర్వే, గ్రామ సర్పంచ్,రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## చెట్ల తోపులో ఉన్న పురాతన కాటమరాజు విగ్రహం.

**పల్లె వెలుగు న్యూస్ వెలుగోడు :**

వెలుగోడు మండలంలోని గుంతకందాల గ్రామంలో నిప్పుల వాగు వద్ద రావి చెట్టు తోపులో కాటమరాజు విగ్రహము కలదు. ఈ విగ్రహము చాలా పురాతనమైనది. ఈ విగ్రహము ప్రజల నిరాదరణకు గురైంది . రాజుల కాలంలో ఏర్పాటైన ఈ విగ్రహము శిలాఫలకంపై అప్పటి లిపి కూడా లిఖించినట్లు కనపడింది. పురాతనమైన ఈ విగ్రహ శిలాఫలకము పునః ప్రతిష్టకు యాదవ సంఘం నాయకుల సహకారంతో ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఎస్ రఘు రాముడు యాదవ్, గురు స్వామి యాదవ్, రాజేష్ యాదవ్ పాల్గొన్నారు.



# జైన్ పరిశ్రమ ప్రారంభానికి సహకరిస్తాం



## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 .పల్లె వెలుగు న్యూస్ :జైన్ పరిశ్రమ త్వరలో ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం జూపాడుబంగ్లా మండలం తంగడంచలోని జైన్ ఇరిగేషన్ సిస్టం లిమిటెడ్ పరిశ్రమ పరిసరాలను నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య తో కలిసి పరిశీలించారు. జైన్ పరిశ్రమ అధికారులు తంగడంచ నుంచి ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యకలాపాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల నుంచి జైన్ పరిశ్రమకు అన్ని విధాల సహకరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రధానంగా తమిళనాడు, కేరళ రాష్ట్రం తరహాలో అరటి పంట కోత దశలో రైతులకు వ్యయం తగ్గించేందుకు రోప్ వే తరహా పద్ధతిని రాయలసీమ జిల్లాల్లో కూడా తీసుకురావాలని జైన్ అధికారులను కలెక్టర్ సూచించారు. వీలైనంత త్వరగా అరటి, బొప్పాయి తదితర పండ్ల మొక్కలను తంగడంచ నుంచి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని జైన్ అధికారులను ఆదేశించారు. తంగడంచ ఫామ్ లో ఉన్న 1600 ఎకరాల్లో విత్తనోత్పత్తి ఏ విధంగా తీసుకురావాలన్న అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో చర్చించి ముందుకు వెళ్తామన్నారు.నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య మాట్లాడుతూ జైన్ పరిశ్రమ గత పాలకుల మూలంగా ముందుకు వెళ్లలేకపోయిందని ప్రస్తుతం ప్రభుత్వ హయాంలోనైనా జైన్ పరిశ్రమ ప్రారంభమయ్యేందుకు చర్యలు



గైకొనాలని జిల్లా కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. జైన్ పరిశ్రమలో 100% స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని జైన్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ ఎం దాసు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, జైన్ పరిశ్రమ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ బాబు, తంగడంచ ఇంచార్జ్ మహేంద్ర బాబు, లైజనింగ్ అధికారి మౌలాలి, జూపాడుబంగ్లా తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం..

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌ను పరిశీలించిన మంత్రి టి.జి భరత్





కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.... కర్నూలులో రాష్ట్రస్థాయి క్యాన్సర్ హాస్పిటల్ సేవలను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. కర్నూల్ మెడికల్ కాలేజీ ఆవరణలోని రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్‌ను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పలు విభాగాలు తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ 2019 జనవరిలో సీఎం చంద్రబాబు నాయుడు స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. ఇప్పుడు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్లో అత్యున్నతమైన వైద్య సేవలు ప్రజలకు అందేలా అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు. రోగులు వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉచితంగా వైద్యం అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.


# తంగడంచ ఫారం భూములను సీడ్ హబ్ గా ఏర్పాటు చేస్తా..... కలెక్టర్.

### హార్టికల్చర్ యూనివర్సిటీ, నెలకొల్పేందుకు కృషి చేస్తాం.... ఎమ్మెల్యే జయ సూర్య.

### జైన్ ఇరిగేషన్ ను సందర్శించిన కలెక్టర్.



జూపాడుబంగ్లా అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్ జూపాడు బంగ్లా మండలంలోని తంగడంచ సీడ్ ఫారం భూములను సీడ్ హబ్ గా అభివృద్ధి చేస్తామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా తెలిపారు. శుక్రవారం తంగడంచ ఫారం భూములను కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే జయసూర్య సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా మాట్లాడుతూ తంగడంచ సీడ్ ఫారం లో 16%వా% ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని అందులో ఏ రకాలైన సీడ్ అభివృద్ధి చేయాలని వ్యవసాయ అధికారులకు ప్రతిపాదనలు ఇవ్వవలసిందిగా కోరామన్నారు. అలాగే ఈ భూములలో ఏపీఐఐసీ కి కొంత భూములను ఇప్పటికే కేటాయించడం జరిగిందన్నారు. స్పీడ్ ఫారం భూముల వివరాలను స్థానిక ఏ డి ఏ అరుణలతను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జై సూర్య మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వ హాయంలో తంగడంచ సీడ్ ఫారం భూముల్లో పరిశ్రమలను నెలకొల్పి ఈ ప్రాంతంలోని రైతులకు వ్యవసాయ కూలీలకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన కోసం ఏర్పాటు చేసినటువంటి వ్యక్తి నవ్యాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించిన వారు సీడ్ ఫారం భూముల లో పరిశ్రమల ఏర్పాటు కోసం ఏ మాత్రం కృషి చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ భూములన్నీ బీడు భూములుగా మారి వ్యవసాయ కూలీలకు ఉపాధి లేక పోయిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంతో సంప్రదించి అధికారుల శాఖ సహకారంతో ఈ భూములలో హార్టికల్చర్ యూనివర్సిటీ, నేలకొల్పే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఫారం



భూముల్లో నెలకొల్పిన జైన్ ఇరిగేషన్ పరిశ్రమను సందర్శించారు. జైన్ ఇరిగేషన్ అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.పరిశ్రమకు కేటాయించిన భూముల వివరాలను , వ్యవసాయ కూలీలకు చెల్లిస్తున్న కూలీ రేట్ల వివరాలను వివిధ రకాలైన ఫైల్స్ ను తీసుకొని జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు రావాల్సిందిగా ఆమె స్థానిక ఫారం ఏ డి ఏ అరుణ లతను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ నాయక్ ,ఎంపీడీవో గోపికృష్ణ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు బషీర్ ,నాగేంద్ర,టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు యాదవ్ ,పలుచాని మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెంచి బాధితులకు న్యాయం చేయాలి..

### జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపియస్ లాంగ్ పెండింగ్ , గ్రేవ్ , మిస్సింగ్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలి.
### రౌడీషీటర్లు , సస్పెక్టులు, పాత నేరస్తుల కదలిక ల పై ప్రత్యేక నిఘా ఉంచాలి.
### విధుల్లో ప్రతిభ కనబరచిన పోలీసులను అభినందించిన ... జిల్లా ఎస్పీ .





కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో... దొంగతనం జరిగిన ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెంచి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపియస్ అన్నారు.

ఈ సంధర్భంగా శుక్రవారం స్ధానిక జిల్లా పోలీసు కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపియస్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు.

కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ గారు సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

సబ్ డివిజన్ ల వారీగా పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దొంగతనాల కేసులను ఛేధించాలన్నారు.

2022 , 2023, 2024 సంవత్సరాల వారీగా చాలా కాలంగా ఉన్న పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఇప్పటి నుండైనా పెండింగ్ కేసులు తగ్గించాలన్నారు.

కప్పట్రాళ్ళ గ్రామంలో యురేనియం పై అపోహాలు వస్తున్నాయి. అటువంటి వాటి పై సంబంధిత పోలీసు అధికారులు దృష్టి సారించాలన్నారు.

మిస్సింగ్ కేసులలో మహిళ మిస్సింగ్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సర్వీస్ ప్రోవైడర్స్ (బ్యాంకు, గ్యాస్ కనెక్షన్, ఆధార్ వంటి ఫోన్ నెంబర్లు) ఆరా తీయాలన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు పోలీసుస్టేషన్ల పరిధులలో రహదారి భద్రతా నియమాల బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు.

ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులు , వేగ నియంత్రకాలు, జిగ్ జాగ్ సూచికలు , స్టాప్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి చర్యలు తీసుకోలన్నారు.

పోలీసుస్టేషన్ లలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఇందులో... ఎస్సైలు ... కె.శ్రీనివాసులు, వి.శ్రీనివాసులు, డి. మహేష్ కుమార్, వై. విజయ్ కుమార్, ఎమ్. తిమ్మారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్ళు ... ఎమ్ . వెంకటేశ్వర్లు, షేక్ అక్బర్ బాషా, మురళీ కృష్ణ, కానిస్టేబుళ్ళు ... ఈ. వినోద్ , వై. ఎర్రిస్వామి, యు.ఆదిలక్ష్మీ ఉన్నారు.

ఈ నేర సమీక్షా సమావేశంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు జె. బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ మరియు సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.



# 21వ అఖిల భారత పశుగణన ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం



పల్లె వెలుగు న్యూస్ - వెలుగోడు ఈ కార్యక్రమం 25-10-2024 నుండి 28-02-2025 వరకు నిర్వహించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ వెలుగోడు మండల అధ్యక్షులు ఆన్నారాపు శేషిరెడ్డి గారు ఈ రోజు ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యులు డాక్టర్ కిషోర్ కుమార్ రెడ్డి, డాక్టర్ జోష్ణ, %ూూ% విశ్వంతమ్మ,%ూూూ% రిహేనా మరియు టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్, పాల శంకర్ రెడ్డి, సూర్య నారాయణ పాల్గొన్నారు..

# టిడిపి నాయకుని కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త, మాండ్ర.



నందికొట్కూరు అక్టోబర్ 25పల్లె వెలుగు న్యూస్ నందికొట్కూరు పట్టణంలో రాయల్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం పట్టణానికి చెందిన టిడిపి రాష్ట్ర ముస్లిం మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షకీల్ అహ్మద్ కుమార్తె వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకకు టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మండ్రా శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు షకీల్ అహ్మద్ ఎమ్మెల్యే గిత్త జయసుర్య, మండ్రా శివానంద రెడ్డి, మరియు నియోజవర్గ టిడిపి నాయకులు లను సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం టిడిపి నేత మాండ్ర శివానందరెడ్డి ఎమ్మెల్యే గిత్త జయసుర్య నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి, పలుచని మహేశ్వరరెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, వీరం ప్రసాద్ రెడ్డి, సౌదీ చాంద్బాషా, నిమ్మకాయల మోహన్, బొల్లెద్దుల రాజన్న, ఘనిభాష, పగడం సోమశేఖర్, ప్రేమ్ కుమార్, వంశి, కాటే పోగు సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటిన్ సముదాయాన్ని పరిశీలించిన కమిషనర్, వైస్ చైర్మన్ రబ్బాని.

### పేదలకు ఐదు రూపాయలకే నాణ్యమైన పోషకాహార భోజనం.
### మెనూ ప్రకారమే భోజనాల పంపిణీ.
### మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ.



నందికొట్కూరు అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్ పేద ప్రజల కడుపు నింపడానికే రాష్ట్రవ్యాప్తంగా సేవ దృక్పథంతో తమ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు " అన్న క్యాంటీన్" ద్వారా నాణ్యమైన పౌష్టికాహారాన్ని ఐదు రూపాయలకే అందించడం ఇది పేద ప్రజలకు ఎంతో మేలు కలగజేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ అన్నారు. శుక్రవారం పట్టణంలోనే అన్న క్యాంటీన్ సముదాయాన్ని మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ, వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని సందర్శించి పరిశీలించారు. అనంతరం క్యాంటీన్ నందు వైస్ చైర్మన్ మొల్ల రబ్బానితో కలిసి కమిషనర్ ఎస్ బేబీ భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ నందు పేదలకు పంపిణీ చేస్తున్న భోజన మెను వివరాలను అడిగి తెలుసుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా వచ్చిన ప్రతివారికి నిబంధన మేరకు భోజనాలు పంపిణీ చేయాలని సిబ్బంది ఆదేశించారు.

# అఖిలభారత పశుగణన నమోదు కార్యక్రమం

### .డాక్టర్ డి.వరప్రసాద్. ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు.



నందికొట్కూరు అక్టోబర్ 25పల్లె వెలుగు న్యూస్ ఏపీ ప్రభుత్వ ఆదేశాల మీదకు 21వ ఆకుల భారత పశుగణన కార్యక్రమాన్ని పగడాల నందికొట్కూరు మండలాల లో పశుగణన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని. ఈ అవకాశాన్ని పశువులు కలిగిన రైతన్నలు అందరు చేసుకోవాలని కోరారు. శుక్రవారం ప్రాంతీయ పశు వైద్యశాల నందు సహాయ సంచాలకులు డాక్టర్ వరప్రసాద్ పశుగణన కార్యక్రమా నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పశు గణ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి గొర్రెలు, మేకలు, కోళ్లు విభిన్న వర్గాలకు చెందిన పశువులను నమోదు చేయడం జరుగుతుందన్నారు. పశు గణన నమోదు సమయంలో ప్రతి ఒక్కరూ తమ వద్ద ఉన్న పశు వులను నమోదు చేయించుకున్నట్లయితే ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సాహకాలను పొందడానికి వీలుంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని ఆయన కోరారు.

## పశుగణన ఇంటింటి సర్వే పోస్టర్లను విడుదల చేసిన-సర్పంచ్



పాములపాడు అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్ -పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో అఖిల భారత పశుగణన-2024 (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం) ఇంటింటి సర్వే పోస్టర్లను గ్రామ సర్పంచ్-వై.మాణిక్యమ్మ, వెటర్నరీ డాక్టర్- పి.భాస్కర్, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య ల చేతుల మీదుగా ఆవిష్కరించారు

ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ పి. భాస్కర్, గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ లు మాట్లాడుతూ పశువులు కలిగిన మరియు పశువులు లేని ప్రతి ఇంటిని సిబ్బంది సందర్శించి వివరాలు సేకరిస్తారన్నారు. కాబట్టి ప్రతి కుటుంబ యజమాని సరైన వివరాలు అందించాలని కోరుచున్నాము అన్నారు.

ఒక ఇంటిలో ఎద్దులు, ఆవులు, గేదెలు, దున్నలు, గొర్రెలు, మేకలు, కోళ్లు, కుక్కలు, పందులు, మరియు అన్ని రకాల పశువుల యొక్క సంఖ్య నమోదు చేయడం జరుగుతుందన్నారు.

ఈనెల 25వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి-28వ తేదీ వరకు (4 నెలలు)పశుగణన జరుగుతుంది.

పశుగణన పూర్తయిన, ప్రతి ఇంటికి స్టిక్కర్స్ అతికిస్తారన్నారు.

ఎన్యుమరేటర్స్ గా పశుసంవర్ధక సహాయకులను, పశు వైద్య అధికారులను సూపర్వైజర్స్ గా నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఏ హెచ్ ఎ ప్రసన్నలక్ష్మి, చాందిని, కరిముల్లా, గోపాలమిత్ర భాస్కర్, సచివాలయ ఉద్యోగస్తులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు




మహానంది అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్ రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పి.రమాదేవి తెలిపారు.శుక్రవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో గ్రామసభను నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్వహించిన భూ రీ సర్వేలో లోపాలు ఉన్నట్టు ఈ ప్రభుత్వం గుర్తించి,వాటిని పరిష్కరించడానికి గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ గ్రామ సభల్లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తామన్నారు.ప్రతి సమస్యకి రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.6 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించడం జరిగిందని,రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రీసర్వేలో వచ్చిన భూ సమస్యల వినతులను గ్రామసభలో స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ కామేశ్వర్ రెడ్డి,ఆర్ఐ సుబ్బారావు,వీఆర్వో మోహన్,టిడిపి నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,ఒంటెద్దు ప్రతాప్ రెడ్డి,అధికారులు,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గార్మి వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 .వెలుగు న్యూస్ నంద్యాల పట్టణం 26 వ వార్డు దేవనగర్ టిడిపి నాయకులు మల్లెల విజయభాస్కర్ , షేక్ ఖాజా నిర్వహించిన గార్మి వేడుకల్లో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని, పూజలు చేసి, అల్లా దీవెనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అల్లా దయవల్ల నంద్యాల నియోజకవర్గం ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని, కుల మతాలకతీతంగా ఈ గార్మి పండుగ జరుపుకోవడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్ల భాష ,బోయ వెంకటేష్, విజయుడు , షఫీ , బేగ్ , విజయ్, దర్గా , గుల్లి ఒకటో వార్డు కౌన్సర్ నాగార్జున , మాజీ కౌన్సిలర్ దస్తగిరి , ఇసుక చాంద్ సభ్యులు షఫీ , రఫీ 26 వార్డ్ దేవనగర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే





**-సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 . పల్లె వెలుగు న్యూస్ :పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 13 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు.





## పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీసు సిబ్బందికి వ్యాస రచన, వక్తృత్వ పోటీలు

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 . పల్లె వెలుగు న్యూస్ నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు సిబ్బందికి ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై లి

సైబర్ క్రైమ్ నేరాలు నియంత్రణలో యువత పాత్రలి అనే అంశాలపై నంద్యాల అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. వీటి యొక్క ముఖ్య ఉద్దేశం సిబ్బంది యొక్క ప్రతిభను వెలికి తీసి ప్రజా శ్రేయస్సు వారి భద్రత కోసం,పోలీస్ వారు అందిస్తున్న సేవలను త్యాగాలను,దైనందిన విధులను ప్రజలకు వివరించాలని సదుద్దేశంతో మరియు ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతున్న ధర్మంలో వాటిని నియంత్రించేందుకు మరియు నేరాలు జరగకుండా అవగాహన పెంచుకొని ప్రజలకు మంచి సేవలు అందించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ వ్యాస రచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 5000/-రూపాయలను రెండవ బహుమతిగా 3000/- రూపాయలను మూడో బహుమతిగా



2000/- రూపాయలను ఇవ్వడం జరుగుతుందని పోలీస్ అధికారులు తెలియజేశారు.

# విద్యాభివృద్ధి కి సేవా గుణంతో సహకరించాలి

**- ఎంఈఓ సోమ శేఖర్.**

బేతంచెర్ల అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్ ప్రస్తుత ఉన్న సమాజంలో విద్యను అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని,మండల విద్యాధికారి సోమశేఖర్ డ్రైవర్స్ కాలనీ ఎంపీ యూపీ ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని డ్రైవర్స్ కాలనీ యందున్న మండల ఎంపియుపి స్కూలుకు,జ్ఞాన నిధి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో 25 వేల రూపాయలు విలువచేసే మైక్ సెట్,స్పీకర్ మరియు ప్రింటర్ ను ప్రధానం చేశారు ఈ సందర్భంగా జ్ఞానానిధి సేవా సంస్థ సభ్యులు కీర్తిశేషులు మిద్దె మద్దిలేటి ( వెలుగు సిసి) భార్య రామలక్ష్మమ్మ తన భర్త జ్ఞాపకార్థంమైక్ సెట్ స్పీకర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య అందజేశారు. ఈ



కార్యక్రమానికి ఎంఈఓ సోమశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ మారుతి మాట్లాడుతూ విద్య యొక్క ప్రాధాన్యత, విద్యార్థుల మంచి నడవడిక గురించి,ఏ విధంగా సమాజంలో మెలగాలని,విద్యను అభ్యసించడంలో విద్యార్థులు ఏకాగ్రత,



క్రమశిక్షణతో మెలగాలని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన నిధి సేవా సంస్థ సభ్యులు జొల్లు తిమ్మయ్య (టీచర్), కె.ఆనంద్, జె.మధు ఈశ్వర్, ప్రశాంత్, ఎల్లయ్య, భగవాన్ ,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పి. చింతలపల్లి లో వినూత్న ఆగ్రో టెక్ రైతు సదస్సులు

### సేంద్రియఎరువులు రైతన్నకునేస్తాలు



ఆళ్లగడ్డ ప్రతినిధి. అక్టోబర్ 25 . పల్లె వెలుగు న్యూస్ :పుట్లూరు మండలం పి. చింతల పల్లి గ్రామం లో వినూత్న ఆగ్రో టెక్ ఎల్ ఎల్ పి సంస్థ రైతు సదస్సు లుశుక్రవారం నిర్వహించారు. వినూత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పి మార్కెట్ డెవలప్మెంట్ ప్రతినిధులు బిల్లా రాజేష్ యాదవ్, ఏ ఎన్ పి. ప్రవీణ్, ఏ ఎస్ ఎం చేన్న కేశవ, యస్ ఓ.ఉదయ్ కుమార్ రెడ్డి, ఎఫ్ ఏ.కిరణ్ అనంతపురం జిల్లా పుట్లూరు మండలం పి చింతలపల్లి గ్రామంలో రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సులో వారు మాట్లాడుతూ పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయన్నారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు.సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారి రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ




సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానం లో అంకాళమ్మ వారికి విశేష పూజలు

శ్రీశైలం. అక్టోబర్ 25 . పల్లె వెలుగు న్యూస్ లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారం అభిషేకం, విశేష పూజలను కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు

నిర్వహించారు.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.


శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది.ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది.

కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది.చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.

కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.

అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేషఅభిషేకం

అర్చన ను నిర్వహించబడ్డాయి.



# నిలిచిన నీరు.. ప్రజల తీవ్ర ఇబ్బందులు..





**విష సర్పాలు సంచారం..**
**విజృంభిస్తున్న దోమలు..ఆందోళనలో ప్రజలు**

**మహానంది అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్** మహానంది మండలం మసీదుపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలల్లో తెలుగుగంగ 13 బ్లాక్ కాలువ చాకిరీ కుంట నిండి ఆ నీరు కాలనీలలోకి దీంతో ఆ నీరు ముందుకు సాగే విధంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్తులు సుబ్బరాయుడు, చిన్నరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు.అధిక వర్షాలు కురిసినప్పుడు చాకిరి కుంట నిండి ఆనీరు ముందుకు పారే విధంగా,డ్రైనేజీ కాలువలు సరిగ్గా లేనందున కాలనీలలో నీరు నిలవండి,అవస్థలు పడుతున్నామన్నారు.ఈ నీరు నిల్వ ఉండడంతో రాకపోకలు సాగించేటప్పుడు,జారీ ఆ నీటిలోనే పడుతున్నామని,మహిళలు,చిన్నపిల్లలు,వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని పేర్కొన్నారు.ఈ నిల్వ ఉన్న నీటి వల్ల విష సర్పాలు సంచారం చేస్తున్నాయని అన్నారు.దోమలకు ఈ వాతావరణం చక్కగా ఒద్దికగా దొరకడంతో అక్కడ దోమల సంఖ్య రోజురోజుకీ రెట్టింపవుతోందని,దోమలు వృద్ధి చెంది అంటూ వ్యాధులు ,మలేరియా డెంగ్యూ,చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబల అవకాశం ఉందని వాపోతున్నారు.గతంలో ఈ సమస్యను ప్రజా ప్రతినిధులు,అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిలిచిన నీరు పారుదల ముందుకు సాగే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ఈ విషయంపై ఈవోఆర్డి నాగేంద్రుడిని వివరణ కోరగా సమస్యను పూర్తిగా తెలుసుకొని,ప్రజా ప్రతినిధులు,ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో తహసిల్దార్ పి.రమాదేవికి ఈ సమస్యపై వినతిపత్రాన్ని గ్రామస్తులు అందజేశారు.

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



**మహానంది అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్** గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎన్ ఎఫ్ పి ఈ,జి డి ఎస్, డి ఈ పి టి నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు.గత మూడు రోజుల నుంచి తమ డిమాండ్లను పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 12,13 తేదీలలో ఢిల్లీ లోని డాక్ భవన్ ఎదురుగా జరిగే నిరాహార దీక్ష కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్. రావు,నాగమణి, శశి,రావుఫ్,శేషయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వైపిపీఎం స్కూలుకు సిమెంట్ బెంచులు అందజేత



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపీఎం ఉన్నత పాఠశాలకు రెండు సిమెంట్ బెంచ్ లను అవోపా వారు అందజేశారు శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో 8 వేల రూపాయలు విలువచేసే రెండు బెంచీలను హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్యకు అందజేశారు బిజినేపల్లి వసుధ రాణి ఉపాధ్యాయురాలు జన్మదినం సందర్భంగా బెంచీలను బహుకరించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు వీరరాఘవయ్య మాట్లాడుతూ ప్రభుత్వ హైస్కూల్ కు బెంచీలను బహూకరించడం మంచి పరిణామం అని సేవా దృక్పథంతో పనిచేస్తున్న సంఘాన్ని అలాగే ఉపాధ్యాయురాలు వసుధా రాణి జన్మదినం సందర్భంగా వైపిపిఎం హైస్కూల్ కు బెంచీలను ఇవ్వడం పట్ల ఆయన అభినందించారు సంఘం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభాకర్ రావు ,రాంప్రసాద్, జనార్ధన్, సత్యం ,పోలయ్య, భరత్ ,రాజా ,శేషయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కృష్ణాపురం గ్రామంలోదారుణ హత్య,

**రోకలి బండతో భర్తను హతమార్చిన భార్య,**
**మద్యం తాగి విసిగిస్తున్నాడని హత్య,**

**ఆత్మకూరు అక్టోబర్ 25 పల్లె వెలుగు న్యూస్** మండలంలోని కృష్ణాపురం గ్రామంలో వ్యక్తి దారుణ హత్య కు గురైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది, పోలీసుల వివరాల మేరకు నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన చిట్యాల ఆదినారాయణ రెడ్డి(35) దారుణ హత్యకు గురయ్యాడు, సిద్ధపల్లి గ్రామానికిచెందినఆదినారాయణరెడ్డికిచిన్నతనంలోనేతల్లిదండ్రులు ఇద్దరు చనిపోయారు, 17 సంవత్సరాల ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం, గంజి వారి పల్లె గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళను వివాహం చేసుకొని ఆదినారాయణ రెడ్డి అవ్వ తాతల గ్రామమైన కృష్ణాపురంలొగత,7-8,సంవత్సరాల నుంచి నివాసం ఉండగావీరికిఇద్దరుసంతానంకుమారుడు,కూతురుఉన్నారు,అయితే భర్త మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని రోజు తాగుతూ తనను పట్టించుకోకపోవడంమే కాకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నడంతో భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి, కూలి పనికి పోయి వచ్చిన భార్యను రోజు తాగిందుకు డబ్బులు ఇవ్వాలని వేధించేవాడు , పనికి పోకుండా భార్య బిడ్డలను పట్టించుకోకుండా విసిగించడంతో రోజు గొడవలు పడేవారు, శుక్రవారం కూడా భార్యాభర్తలు ఇద్దరు గొడవపడే క్రమంలో విసుకు చెందిన భార్య లక్ష్మీదేవి ఇంట్లోనే భర్తను రోకలి బండతో తలపై కొట్టడంతో తీవ్ర గాయాలైన భర్త మృతి చెందాడు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు,




## శ్రీశైలదేవస్థానం లో ఊయల సేవ



**శ్రీశైలం. అక్టోబర్ 25 .పల్లె వెలుగు న్యూస్** శ్రీశైల దేవస్థానంలో లోకకల్యాణం కోసం దేవస్థానం శుక్రవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించ బడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.

అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది.

ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.



## మాజీ ఆర్థిక మంత్రి వస్తున్నారని మున్సిపల్ గేటుకు తాళాలు వేసిన మున్సిపల్ అధికారులు



**పల్లె వెలుగు న్యూస్ అక్టోబర్ 25** డోన్ పట్టణంలో మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వాకింగ్ వస్తున్నారని తెలుసుకొని మున్సిపల్ అధికారులు గేటుకు తాళాలు వేసి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రజల కోసం ఉదయం పూట వాకింగ్ చేయడానికి వారి హయాంలో పార్కును ఏర్పాటు చేస్తే ఈ రోజు నేను వస్తున్నానని తెలిసి ప్రజలను ఇబ్బంది పెట్టడం ఎంత అన్యాయమని మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఇప్పటికీ కొన్ని అందుబాటులోకి తీసుకురాకుండా నీరు కారుస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అవుతున్నా ఇంకా అమలు కాని సూపర్ సిక్స్ పథకాలు బస్టాండ్లో పిల్లవాడిని అడిగినా సూపర్ సిక్స్ పథకాలు ఇంకా అమలు కాలేదని చెబుతారు. ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా మున్సిపల్ కమిషనర్ వ్యవహరిస్తున్నారన్నారు.మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు.

## హైదరాబాద్‌లో పోలీస్ కుటుంబాల ధర్నా

**హైదరాబాద్ పల్లె వెలుగు న్యూస్ :** హైదరాబాద్‌లోని కొండాపూర్ చౌరస్తాలో కొండాపూర్ 8వ బెటాలియన్ ముందు పోలీస్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ఇవాళ(శుక్రవారం) భారీ ధర్నా చేపట్టారు. ప్రధాన రహదారిపై బైఠాయించి కానిస్టేబుళ్ల భార్యలు, పిల్లలు ఆందోళనకు దిగారు. ఇటీవల పోలీసులు అరెస్ట్ చేసిన కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'వి వాంట్ ఎక్ పోలీస్' అంటూ నినాదాలు చేశారు. దీంతో గచ్చిబౌలి కొండాపూర్ రూట్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్‌ని కొత్తగూడ కొండాపూర్ ఫ్లై ఓవర్ మీదుగా మళ్లించారు. రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కావడంతో బెటాలియన్ ప్రధాన ద్వారం ముందు బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని పోలీసులతో బెటాలియన్ కానిస్టేబుళ్లు గొడవపడుతున్నారు.

**కూలీలుగా మార్చి, వేధింపులకు గురి చేస్తున్నారు...** మరోవైపు గౌరవప్రదమైన పోలీసు ఉద్యోగంలో ఉన్న తమ భర్తలను అధికారులు కూలీలుగా మార్చి, వేధింపులకు గురి చేస్తున్నారంటూ 17వ బెటాలియన్ పోలీసు కానిస్టేబుళ్ల భార్యలు, వారి కుటుంబ సభ్యులు సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి, గద్వాల జిల్లా ఎర్రవల్లిలోని జాతీయ రహదారులపై బైఠాయించి ఆందోళనకు దిగారు. తెలంగాణలో ఏక్ స్టేట్ - ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో అంబేద్కర్ విగ్రహం వద్దకు బెటాలియన్ పోలీసు కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబ సభ్యులు తరలి వచ్చి బైఠాయించారు.

**న్యాయం చేయాలి...** తమ భర్తల సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలంటూ ధర్నా చేపట్టారు. డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆందోళన కారులను అదుపులోకి తీసుకొని సర్దాపూర్‌లోని బెటాలియన్ వద్దకు తరలించారు. కమాండెంట్ శ్రీనివాసరావు వారి సమస్యలను విని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కానిస్టేబుళ్ల భార్యలు మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగానికి తమ భర్తలు చేస్తున్న పనికి సంబంధం లేకుండా పోయిందన్నారు. పోలీసు ఉద్యోగం పేరుతో బెటాలియన్‌లో కూలి పనులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భర్తలు డ్యూటీ చేయాలంటే భయంతో వణికిపోతున్నారని అన్నారు.




**సెలవులు ఇవ్వట్లేదు..** ఇళ్లలో శుభకార్యాలు జరుపుకోవడానికి కూడా సెలవులను ఇవ్వకుండా అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని వాపోయారు. బెటాలియన్‌లో పని చేసే వారు చనిపోతే కానిస్టేబుళ్లే అంత్యక్రియలు చేయాలని, వారే డప్పులు కొట్టాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పోలీసు విధానాన్ని తెలంగాణలో అమలు చేసి తమ భర్తలకు వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. డిచ్‌పల్లిలో ఆందోళన విరమించాలని కోరగా వినకపోవడంతో.. పోలీసులు వారిని బలవంతంగా లాక్కెళ్లి.. అక్కడి నుంచి పంపించివేశారు.

## శ్రీశైల దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం. అక్టోబర్ 25 . పల్లె వెలుగు న్యూస్** శ్రీశైల దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) శుక్రవారం వి. రమణయ్య, భాగవతార్, ప్రొద్దుటూరు, కడప జిల్లా వారిచే భూకైలాస్ హరికథాగానం ఏర్పాటు కార్యనిర్వహణాధికారి చంద్రశఖరరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ హరికథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమానికి తబలా సహకారాన్ని ఎస్. భాస్కర్, హార్మోనియం సహకారాన్ని వై. కృష్ణమూర్తి అందించనున్నారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.





## జోగులాంబ ఆలయంలో వసతుల నిర్వహణకు వేలం..

**అలంపూర్ పల్లె వెలుగు న్యూస్ :**

జోగులాంబ గద్వాల్ జిల్లాలోని అలంపూర్‌లో ఉన్న శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానంలో ఇవాళ (శుక్రవారం) కీలక ప్రక్రియ ముగిసింది. ఆలయానికి సంబంధించిన టెంకాయలు, వసతి గృహాల నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణ, షాపులకు, పార్కింగ్ స్థలాల నిర్వహణకు సంబంధి వేలంపాట ప్రక్రియ జరిగింది. హోరాహోరీగా సాగిన వేలంలో సరికొత్త రికార్డులు నమోదయ్యాయి.

టెంకాయల ( పూజా సామాగ్రి) వేలం రికార్డ్ స్థాయిలో జరిగింది. గతంలో కంటే రెట్టింపు ధర పలికింది. పూజా సామాగ్రి వేలం ఈసారి ఏకంగా రూ.1.27 కోట్లు పలికింది. మొత్తం అన్ని వసతుల నిర్వహణ వేలం ద్వారా ఆలయానికి మొత్తం రూ.3.48 కోట్ల ఆదాయం లభించింది.

కాగా శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం.. జోగులాంబ గద్వాల్ జిల్లాలోని అలంపూర్‌లో ఉంది. రోడ్డు మార్గంలో హైదరాబాద్ నుంచి అలంపూర్ దాదాపు 220 కిలోమీటర్ల దూరంలో ఉంది. హైదరాబాద్-బెంగళూరు హైవే ద్వారా చేరుకోవచ్చు.



# తెలంగాణ పెళ్లి నేపథ్యంలో 'లగ్గం'



ఈ వారం పెద్ద చిత్రాలు హవా లేకపోవడంతో చిన్న సినిమాలు విడుదలకు క్యూ కట్టాయి. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన చిత్రాల్లో 'లగ్గం' చిత్రం ఒకటి. బేవార్స్, భీమదేవరపల్లి బ్రాంచ్ వంటి చిత్రాల దర్శకుడు రమేష్ చెప్పాల తెరకెక్కించారు. సాయి రోనక్, పగ్యా నగ్రా జంటగా నటించిన ఈ చిత్రంలో సీనియర్ ఆర్టిస్టులు రాజేంద్రప్రసాద్, రోహిణి కీలక పాత్రలు పోషించారు. కుటుంబ కథా చిత్రంగా రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను ఏ మాత్రం అలరించిందో చూద్దాం.

తెలంగాణలోని ఓ పల్లెలో నివసిస్తుంటాడు సదానందం (రాజేంద్రప్రసాద్). తన కూతురు మానస (ప్రగ్యా నగ్రా) సాఫ్ట్‌వేర్ ఉద్యోగితో పెళ్లి చేస్తే సుఖపడుతుందని భావిస్తాడు. తన మేనల్లుడు చైతన్య (సాయి రోనక్) మంచి జీతం ఉన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. మంచి జీతం, కారు, బంగ్లా విలాసవంతమైన జీవితం ఉన్న అతన్ని అల్లుడిగా చేసుకోవాలనుకుంటాడు. మేనల్లుడితో కూతురి పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకారం తెలుపుతాయి. పెళ్లి పనులు సందడిగా మొదలైపోతాయి. అయితే అనుకోని పరిస్థితుల్లో చైతన్య ఉద్యోగం పోతుంది. తనకు ఎట్టి పరిస్థితిలో సాఫ్ట్‌వేర్ జాబ్ వున్న అల్లుడే కావాలని పట్టుబట్టి కూర్చుంటాడు సదానందం. అల్లుడుకి జాబ్ లేదని తెలిసిన తర్వాత ఆ పెళ్లి తప్పించడానికి సదానందం ఏం చేశాడు? ఈ పెళ్లి చైతన్య, మానసకి ఇష్టం ఉందా లేదా? సాఫ్ట్‌వేర్‌పై సదానందంకు ఎందుకంత ఆసక్తి అనేది మిగతా కథ.

సాఫ్ట్‌వేర్ అల్లుడు మాత్రమే కావాలనుకునే ఓ మేనమామ చుట్టూ తిరిగే కథ ఇది. తెలంగాణలో జరిగే పెళ్లిలో ప్రతి ఘట్టాన్ని అందంగా చూపిస్తూ దాని చుట్టూనే కొన్ని పాత్రలు, సంఘర్షణలను చూపించాలన్నది దర్శకుడి ప్లాన్ అన్నట్లు సినిమా చూస్తే తెలుస్తుంది. పెళ్లి, ఆ సన్నివేశాలు, పాటలు, ఫీల్‌గుడ్‌గా అనిపించాయి. పెళ్లి చుట్టూ తను రాసుకున్న సాఫ్ట్‌వేర్ కామెంటరీ, ప్రేమ, భావోద్వేగాలు మధ్య తేడాలు ఇందులో అంతగా అతకలేదు. రాజేంద్రప్రసాద్‌కు సాఫ్ట్‌వేర్ మీదున్న ఆసక్తితో ప్రారంభమైన సీన్స్ పెళ్లి పనులు ఇరు కుటుంబాల సందడి, సింపుల్‌గా సాగే కథనం, విశ్రాంతి సమయానికి టర్న్ తీసుకుంటుంది. ఫస్టాఫ్ మధ్యలోనే ఆ మలుపుని ఊహించవచ్చు. ఇంటర్వెల్ తర్వాత హీరో చెప్పే వెర్షన్ ఇంకో లైన్ కలుస్తుంది. ఆ సందర్భంలో ఇరు కుటుంబాల మధ్య వచ్చే సన్నివేశాలు సింక్‌లో ఉండవు. అయితే మేనత్తగా రోహిణి, మేనకోడలిగా మానస పాత్రలను బలంగా రాసుకున్నాడు దర్శకుడు. రోహిణి నటన కళ్ల నీళ్లు తిరిగేలా చేస్తుంది. మణిశర్మ బీజీఎంలో ఆ సన్నివేశాలపై ఇంపాక్ట్ చూపించింది. సాఫ్ట్‌వేర్ జాబులపై ఇప్పటి తల్లిదండ్రులకు ఉన్న ప్రత్యేకమైన అభిమానం నిత్యం ఏదో ఒక మాధ్యమంలో చూస్తూనే ఉంటున్నాం. జాబ్‌ల రీత్యా విదేశాల్లో స్థిరపడ్డవారు అత్యవసర పరిస్థితుల్లో సొంతవారి దగ్గరకు రాలేని పరిస్థితిని చూస్తున్నాం. ఆ పాయింట్స్ ఆధారంగా కథను క్లోజ్ చేయడం రొటీన్‌గా అనిపించింది.

సాయిరోనక్ చైతన్య పాత్రకు యాప్ట్ అయ్యాడు. సహజంగా నటించారు. హ్యాండ్సమ్‌నెస్, స్క్రీన్ ప్రజెన్స్ బావుంది సాధారణ కుర్రాడిగా ఇమిడిపోయాడు, ప్రగ్యా నాగ్రా పల్లెటూరి అమ్మాయి పాత్రలో కుదిరింది. రాజేంద్రప్రసాద్‌కు ఈ తరహా పాత్రలు కొత్తేమీ కాదు. కొట్టిన పిండి లాంటి పాత్ర ఇది. అలవోకగా చేశారు. కానీ తెలంగాణ యాస ఆయనకు సూట్ కాలేదు. సహజత్వం మిస్ అయింది. ఇక రోహిణి నటన గురించి కొత్తగా చెప్పక్కర్లేదు. ఆమె నటనకు పేరు పెట్టక్కర్లేదు. ఎమోషనల్ సీన్స్ చేయడంలో రోహిణి ఆమె దిట్ట. ఇందులో మేనకోడలితో ఆమెకు వున్న ఎటాచ్‌మెంట్ హత్తుకునేలా ఉంటుంది. ఎల్‌బి శ్రీరామ్ తనదైన శైలిని చూపించారు. డీజే క్యారెక్టర్‌లో చమ్మక్ చంద్ర నవ్వించాడు. రఘుబాబు, శ్రీకృష్ణుడు, రచ్చ రవి, సప్తగిరి లాంటి టైమింగ్ ఆర్టిస్ట్‌లను దర్శకుడు సరిగ్గా ఉపయోగించుకోలేదు. పాత్రల వరకూ వారంతా న్యాయం చేశారు. బాల్‌రెడ్డి కెమెరా పనితనం ఉన్నతంగా ఉంది. సినిమాకు అదొక ఎసెట్. మణిశర్మ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ టచ్ చేసింది. చరణ్ అర్జున్ ఇచ్చిన పాటల్లో పెళ్లి పాట, చివర్లో వచ్చే అప్పగింతల పాట వినడానికి, చూడటానికి బావున్నాయి. ఎడిటింగ్ ఓకే అనిపించింది. నిర్మాణ విలువలు కథకు తగ్గట్టు ఉన్నాయి. 'బలగం' చిత్రం స్ఫూర్తితో తెలంగాణ ఆచార సాంప్రదాయలతో కూడుకున్న కథలు రాయడానికి ఆసక్తి చూపిస్తున్నారు మేకర్స్. లగ్గం చిత్రం ఆ స్ఫూర్తితోనే వచ్చిందని టైటిల్ ప్రకటించగానే అర్థమైంది. తెలంగాణలో జరిగే పెళ్లిలోని ప్రతి విషయాన్ని వివరంగా చూస్తూ ఒక ఫ్యామిలీ డ్రామాతో పాటు. సొసైటీలో పెళ్లి వ్యవస్థ ఎలా ఉందో చెబుతూ దర్శకుడు కథ రాసుకున్నాడు. ఎలాంటి అసభ్యత లేకుండా క్లీన్ ఫిల్మ్‌గా తీయడం అభినందనీయం. అయితే స్టార్‌డమ్ లేని సినిమాలకు కంటెంట్ కింగ్‌గా ఉంటుంది. మరీ ఇంత క్లీన్‌గా ఉన్న సినిమా జనాల్ని థియేటర్‌కి రప్పిస్తుందా లేదా అన్నది చూడాలి.

# జానీ మాస్టర్ విడుదలయ్యారు



అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ శుక్రవారం హైదరాబాద్ చంచల్ గూడ జైలు నుంచి బెయిల్‌పై విడుదల అయ్యారు. హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దాదాపు 36 రోజుల తర్వాత చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న జానీ మాస్టర్ బెయిల్‌తో బయటికి వచ్చారు. జానీ మాస్టర్ జైలు నుంచి బయటికి రావడంతో ఆయన కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఇదిలాఉండగా.. పది రోజుల క్రితం నేషనల్ అవార్డు తీసుకోవడం కోసం జానీ మాస్టర్‌కు రంగారెడ్డి కోర్టు ఐదు రోజుల మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. కానీ ఫొక్సో చట్టం కింద జానీ మాస్టర్ అరెస్టు అయిన నేపథ్యంలో ఆయనకు వచ్చిన అవార్డును కమిటీ తాత్కాలికంగా నిలిపివేయడంతో తనకు వచ్చిన బెయిల్‌ను రద్దు చేసుకుని జానీ మాస్టర్ జైలుకు వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలోనే ఈ సారి హైకోర్టులో బెయిల్ కోసం అప్పీల్ చేయగా తెలంగాణ హైకోర్టు.. రెగ్యూలర్ బెయిల్ మంజూరు చేసింది.

అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న జానీ మాస్టర్‌ను గత నెలలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గోవాలో జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి.. అక్టోబరు 3వ తేదీ వరకు (14 రోజుల) రిమాండ్ విధించారు.

అలాగే జానీ మాస్టర్‌ను కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలవగా.. నాలుగు రోజుల పాటు కస్టడీ విధిస్తూ రంగారెడ్డి కోర్టు తీర్పునిచ్చింది. దీంతో జానీమాస్టర్‌ను నాలుగు రోజుల పాటు నార్సింగ్ పోలీసులు విచారించారు. పోలీసుల కస్టడీలో బాధితురాలే తనను వేధింపులకు గురి చేసిందంటూ జానీ మాస్టర్ సంచలన వ్యాఖ్యులు చేశారు. అలాగే ఈ అంశానికి సంబంధించి జానీ మాస్టర్ భార్య సుమలత ఫిల్మ్ ఛాంబర్‌కు ఫిర్యాదు చేసింది. ఇలా నడుస్తున్న ఈ కేసులో ప్రస్తుతం జానీ మాస్టర్ బెయిల్‌పై విడుదలయ్యారు.

# 'కన్నప్ప'కు
## వినూత్నంగా ప్రమోషన్స్..



'కన్నప్ప' సినిమా విడుదలకు సిద్ధమవుతోన్న సందర్భాన్ని పురస్కరించుకుని టీమ్ ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్, నటుడు అర్పిత్ రంకాతో కలిసి కేదార్‌నాథ్, బద్రీనాథ్ రిషికేశ్‌లో ఆధ్యాత్మిక తీర్థయాత్రకు బయలుదేరారు. ఈ బృందం దైవిక ఆశీర్వాదం కోసం ఈ పవిత్ర యాత్రను చేపట్టింది. పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటైన కేదార్‌నాథ్‌ను 'కన్నప్ప' టీం సందర్శించింది. ఆపై బద్రీనాథ్‌లో ప్రార్థనలు కూడా చేశారు. రిషికేశ్ సందర్శనతో వారి ప్రయాణం ముగిసింది. ఈ ట్రిప్‌పై విష్ణు మంచు మాట్లాడుతూ.. కేదార్‌నాథ్, బద్రీనాథ్, రిషికేష్‌కు రావడం ఆనందంగా ఉంది. పరమ శివుడి పరమ భక్తుడి కథగా 'కన్నప్ప' చిత్రం విడుదలకు ముందే మొత్తం 12 జ్యోతిర్లింగాలను సందర్శించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మా ఎపిక్ యాక్షన్ చిత్రం విడుదల కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు. ప్రస్తుతం విష్ణు మంచు షేర్ చేసిన ఈ తీర్థయాత్ర ఫొటోలు వైరల్ అవుతున్నాయి. 'కన్నప్ప' ఫస్ట్ లుక్, టీజర్ అభిమానులలో ఉత్సాహాన్ని నింపిన విషయం తెలిసిందే. 'ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్' వంటి ఇతిహాసాల స్ఫూర్తితో, ప్రముఖ హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ షెల్డన్ చౌ చే న్యూజిలాండ్‌లోని సుందరమైన ప్రకృతి దృశ్యాలలో చిత్రీకరించబడిన ఈ చిత్రం విజువల్ వండర్‌గా ఉండబోతుందని మేకర్స్ చెబుతున్నారు.

ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, శరత్ కుమార్‌తో సహా భారీ తారాగణం నటించిన ఈ చిత్రంలో కథానాయకుడిగా నటిస్తున్న విష్ణు మంచు ఈ చిత్రాన్ని.. భక్తి, శౌర్యం, ఆధ్యాత్మిక అన్వేషణతో కూడిన ప్రయాణంగా అభివర్ణించారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబర్‌లో రిలీజ్ ఉంటుందని ఇప్పటికే మేకర్స్ తెలిపి ఉన్నారు.



# అన్‌స్టాపబుల్ స్టేజ్‌పై బాలయ్య..

ఆహాలో కనీవినీ ఎరుగని రీతిలో సక్సెస్ సాధించిన బాలయ్య 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె' సీజన్ 4కు చేరుకుంది. సీజన్ 4 ఎపిసోడ్ శుక్రవారం సాయంత్రం గ్రాండ్‌గా మొదలైంది. అయితే గెస్ట్ కంటే ముందు బాలయ్య తన అభిమానుల కోసం ఈసారి ఓ గిఫ్ట్ ఇచ్చారు. ప్రతి ఎపిసోడ్‌లో తను నటించిన పాత్రలలోని కొన్నింటి వేషదారణలో వచ్చి.. డైలాగ్స్ చెబుతానని తెలిపారు. అలాగే ఈ ఫస్ట్ ఎపిసోడ్‌లో పై లుక్‌తో దర్శనమిచ్చారు. ఇంతకీ ఆహాలో బాలయ్య కనిపించిన ఈ ఫస్ట్ గెటప్ ఏ సినిమాలోదని అనుకుంటున్నారు. ఆ విషయం తెలియాలంటే.. ఎపిసోడ్‌లోకి వెళ్లాల్సిందే.

ఈ గెటప్ ఆయన నటించిన 'బొబ్బిలిసింహం' సినిమాలోది. ఈ గెటప్‌లో బాలయ్య స్టేజ్‌పైకి వచ్చి ఓ పవర్ ఫుల్ డైలాగ్ చెప్పారు. "అన్యాయం చేసినవాడి చేతులు నరకడానికి మా అన్న ఉన్నాడు అని ఓ చెల్లి ఎదురుచూస్తున్నప్పుడు నేను దాదానే. పేదవాడి కడుపులో ఉన్న అన్నాన్ని లాక్కొని తినే క్యాప్టలిస్ట్ కాలర్ పట్టుకోవాల్సి వస్తే.. నేను డిక్టేటర్‌నే. ఆయుధంతోనే అవినీతిని అంతం చేయాల్సి వస్తే.. నేను విప్లవకారుడినే. చదువు ఎంతున్నా.. ఎదిగిన ఎత్తు ఎంతైనా.. తను పుట్టిన గడ్డ కోసం, తన వారి కోసం.. ఎంతటి వాడినైనా ఎదురించడమే నాయకుడి లక్షణం" అని బాలయ్య డైలాగ్ చెబుతుంటే.. ఈలల మోత మోగిపోయింది. న్యాయం కోసం, నిజం కోసం దేనికైనా సిద్ధపడాలని విజయరాఘవ భూపతి 'బొబ్బిలిసింహం'లో మనకు చెప్పిన నీతి. నాటికి, నేటికి, నీతికి నేను నమ్మినదాని కోసం దేనినైనా ఎదురిస్తాను కాబట్టే.. మీ ముందు అన్‌స్టాపబుల్‌గా నిలబడ్డానని బాలయ్య చెప్పుకొచ్చారు.

ఈ సినిమాకు సంబంధించి ఏమైనా ప్రశ్నలు అడుగుతారా? అని ఈ షో లైవ్‌గా చూస్తున్న ఆడియెన్స్‌ని బాలయ్య అడుగగా.. ఓ ఆడియెన్ ఈ సినిమా కథ మీ లైఫ్‌లో ఎంత ప్రభావం చూపించింది అని అడిగారు.

దీనికి బాలయ్య సమాధానమిస్తూ.. నిజం చెప్పాలంటే.. ఈ పాయింట్ నా నుండే పుట్టింది. నేనే రైటర్స్‌కు చెప్పి చేయించింది. నేను ఎన్నో సార్లు, ఎన్నో ప్రాంతాలకు షూటింగ్‌లకు వెళుతుంటాను. అక్కడ చదువుకున్నాడండి, సిటీ వెళ్లిపోయాడు, ఫారిన్ వెళ్లిపోయాడంటూ కొందరు చెబుతున్న మాటలు వినిపించేవి. అప్పుడు అనిపించేది.. ఎంత డబ్బున్నా, ఎంత చదువుకున్నా వాళ్ల ఊరి వారి కోసం ఫైట్ చేయాలి కదా. అందుకనే, ఆ స్ఫూర్తితోనే 'బొబ్బిలిసింహం' సినిమా తీశాం. అదే స్ఫూర్తితో ఇప్పుడు నేను మూడోసారి హిందూపూర్ ఎమ్మెల్యే అయ్యాను. పవర్‌లో ఉన్న పార్టీ అయినా, ఎక్స్ పార్టీ అయినా.. నేను హిందూపూర్ కోసమే నిలబడ్డాను. నా ప్రజలే నా దైవాలు. వాళ్లకోసం ఎంతదూరమైనా వెళతాను. అవసరమైతే విజయరాఘవ భూపతిని అవుతాను.. అంటూ అందరికీ వెల్‌కమ్ చెప్పారు బాలయ్య.



# ఈ టాలీవుడ్ ఐశ్వర్యారాయ్.. గురించి మీకు తెలుసా?



ఐశ్వర్య రాయ్‌తో బ్రేకప్ తర్వాత 2005లో సల్మాన్ ఖాన్ చేసిన చిత్రం లక్కీ. ఈ సినిమా ద్వారా అచ్చం ఐశ్వర్యరాయ్‌ని పోలి ఉండే స్నేహా ఉల్లాల్ను బాలీవుడ్‌కు పరిచయం చేశాడు ఈ కండల వీరుడు. ఈ సినిమాతో అతి తక్కువ టైంలోనే ఎక్కువ పాపులారిటీ సంపాదించుకుంది.

జూనియర్ ఐశ్వర్యగా యూత్‌లో మంచి క్రేజ్‌ను సంపాదించుకుంది తర్వాత మరో ఒకటి రెండు హిందీ చిత్రాలలో మాత్రమే అవకాశాలు దక్కించుకోగలిగిన స్నేహా. వయస్సులో చిన్నగా అనిపించడం, స్టడీ అమె కెరీర్‌కు ఇబ్బందిగా మారాయి. దాంతో ఛాన్సులు సన్నగిల్లాయి. ఇక ఆ తర్వాత 2008లో తొలిప్రేమ డైరెక్టర్ కురుణాకరన్ దర్శకత్వం వహించిన ఉల్లసంగా ఉత్సాహంగా సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఈ జూనియర్ ఐష్ ఆ చిత్రం భారీ విజయంతో వరుసబెట్టి సినిమా అవకాశాలు దక్కించుకుంటూ పోయింది. బాలకృష్ణతో సింహా, మంచు మనోజ్ నేను మీకు తెలుసా, సుశాంత్ కరెంటు, అల్లరి నరేశ్ మడత ఖాజా, యాక్షన్ వంటి సినిమాల్లో నటించింది. కానీ తర్వాత వాటిని నిలబెట్టుకోలేక వేరే ఇండస్ట్రీ వైపు మళ్లడంతో కెరీర్ ఎండింగ్‌కు వచ్చేసింది.

చివరగా తెలుగులో నవదీప్ హీరోగా 2014లో వచ్చిన అంతా నీ మాయలోనే మాత్రే కనిపించింది. మళ్లీ 2020లో తెలుగు, హిందీ బై లింగ్వల్ వెబ్ సిరాస్ ఎక్‌పైరీ డేట్ అనే వెబ్ సిరీస్‌లో నటించింది.

ఇక ఆ తర్వాత బాలీవుడ్‌లోనే 2022 వరకు అడపాదడపా సినిమాలు చేసి ప్రస్తుతం ఖాళీగా ఉంది. అయిన సోషల్ మీడీయాలో యాక్టివ్‌గా ఉంటున్న స్నేహా అప్పుడప్పుడు తన హాట్ ఫొటోలతో కుర్రకారును గిలిగింతలు పెడుతోంది.

# కన్నడలో పుష్ప బ్యాక్ ఫైర్!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న 'పుష్ప 2 ది రూల్' సినిమాపై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయి. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మైత్రీ నిర్మాతలతో పాటు దేశవ్యాప్తంగా 'పుష్ప-2' చిత్రాన్ని విడుదల చేస్తున్న డిస్ట్రిబ్యూటర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ చిత్రం కొత్త విడుదల తేదీని ప్రకటించారు. అల్లు అర్జున్ అభిమానులకు మరో శుభవార్త చెప్పారు. మొదట అనుకున్నట్లు డేట్ కన్నా ఒక రోజు ముందే ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని నిర్మాతలు ప్రకటించారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. డిసెంబర్ 5న పుష్ప 2, ఆరు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మీటింగ్ అనంతరం కర్ణాటకలో సెగలు రేకెత్తాయి. ఇంతకీ ఏమైందంటే.. ఈ ఈవెంట్‌లో కర్ణాటక డిస్ట్రిబ్యూటర్స్ మాట్లాడుతూ.. కెజిఎఫ్, కాంతార రికార్డులు బద్దలయ్యే స్థాయిలో రిలీజ్ ఇస్తామని, ఎక్కువ షోలు వేసుకుని మరిచిపోలేని మైలురాళ్ళు సాధిస్తామని చెప్పారు. దీంతో కర్ణాటక సినీ ప్రేమికులు మండిపడుతున్నారు. కన్నడ సినిమా ఫ్రైడ్‌గా నిలిచినా సినిమాలను ఉదాహరించి కామెంట్స్ చేయడం ఏంటని ఫైర్ అవుతున్నారు. ఇప్పటికే కర్ణాటకలో తెలుగు సినిమాల అధిపత్యంపై అక్కడి నిర్మాతలు కోపంతో ఉన్నారు. గతంలోనూ సీనియర్ యాక్టర్ రాజ్ కుమార్ నేతృత్వంలో ఇతర భాష చిత్రాలను కన్నడలో రిలీజ్ చేయొద్దు అని నిషేధం విధించారు. అయితే ఆయన మరణం తర్వాత నిషేధం ఎత్తివేశారు. సౌత్‌లో అల్లు అర్జున్ కి తెలుగు రాష్ట్రాల తర్వాత కేరళలో కంటే కర్ణాటకలోని ఎక్కువ కలెక్షన్స్ వసూల్ అవుతున్నాయి. పుష్ప రిలీజ్ ఈ నేపథ్యంలో ఇలాంటి పరిస్థితిలు ఎదురవడం కాస్త ఎదురు దెబ్బనే చెప్పుకోవాలి.

మరోవైపు 'పుష్ప 2'లో జాతర ఎపిసోడ్ హైలెట్ కానుందని, ఇది మాస్టర్ పీస్‌లా డిజైన్ చేశామని, ఈ ఎపిసోడ్ కోసం చాలా కష్టపడ్డామని తెలిపారు రవి శంకర్(%=ఖుజఱ రాష్ట్రుఅన్ఖుతీ%) . "జాతర ఎపిసోడ్ థియేటర్లో రోమాలు నిక్కబోడిచేలా ఉంటుంది. దాదాపు 35 రోజులు చిత్రీకరణ చేశాం. పది పదిహేను రోజులు రిహార్సల్స్ కూడా జరిపాం. ఈ ఎపిసోడ్ కోసం బన్నీ చాలా కష్టపడ్డారు. రోజంతా మొహానికి రంగులేసుకుని, చీర కట్టుకొని సెట్లో కూర్చునేవారు. ఆయన పడిన కష్టానికైనా 'పుష్ప 2' పెద్ద హిట్ కావాలి. ఈ సీన్ కోసం మైండ్ లెస్‌గా లెక్కలు లేకుండా ఏం వృధాగా ఖర్చు పెట్టలేదు" అని అన్నారు.

